The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందాదారూ ౯-౦-౦ అర్ధ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	GOLKONDA PATRIKA HYDERABAD, Dn. MONDAY 1-10-1934	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

107479

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ భాద్రపద బ॥ ౨ సోమవారము ౧-౧౦-౧౯౩౪. { సంచిక ౪౦

సంశయ నివారణము

"బాలకవి అష్టావధాని ఆంగ్లేయ యంత్ర విద్యావిశారద శ్రీహరిదాస కేసరికిశోర" శ్రీమత్తిరుమల గొబ్బూరి నృసింహాచార్యులుగారు వేలూరు

తా॥ సిద్దిపేట (మెదకు) —

మ॥ శ్రీ మదనంతకోటి పరసీజ సవాండములన్ సృజించి స
త్స్వామిపదంబు గాంచి నిజధర్మము లన్ వివరించి భక్తిలో
కామయము ల్వహించి పరిశాంత్యము లెల్ల నడంచి మించు నా
శ్రీమహిళామణీ విభుని జేరసె తు నభీష్టసిద్ధికిన్

మ॥ లీల వాడంబుజ సంభవాత్మజుడు స
త్కీర్తి ప్రతిష్ఠల్ కల్గిన దా
ప్రకటోత్సాహము మీర గ్రుమ్మరి జగన్
ప్రాజ్ఞ యశన్ గాంచు తో
రికి సంధిల్లన మేయు భక్తజన సు
శ్రీవర్ధనున్ విష్ణు గా
వకళా ప్రౌఢిని ముందునన్ జనియె నా
నాకాధిత్రుల్ జేరగన్

ఉ॥ అంతట తాళ్య మేధి వినయంబున నారదు జేరి గౌరవం
బెంతయు సల్పి 'నీవు మేటి మునీంద్ర' భవచ్చరణాబ్జసేవ మా
స్వాంతము లందు శాంతము నిశాంతము జేసె నధన్యమింక నే
వింతలు నైన దెల్పదగు నీమలవింపుగ నింపుతో మునీ

చం॥ అనవిని నారదుండనుమునీశ్వరాధిప' వింతలకేమి లోటు మా
కనయము శ్రీరమావిభుని యద్భుతలీలల గాంచుచున్ జనన్
గవదగు భానునీ సలిల ఖండిత రాహుమి కౌని యుద్ధ సు
ధ్ధన సంవాదముల్ సుజన చారువిశాల యశోనినాదముల్

మ॥ కలిమా యందగులొంది న్యాయమును స
త్కృత్యంబు సద్భక్తి యున్
గలలో నైన నెఱుంగనట్టి ఖలుల్
గర్వాంధులై మర్దముల్
కులధర్మంబుల గూలద్రోయు మనుజుల్
రూపస్థ మండపాకముల్
బలుపాండిత్యము మాకె కల్గెననుచున్
భావించు దుర్మార్గులన్

చం॥ సరసుడు సత్కవీశ్వరులు సజ్జనులా హరి పాదసేవ నా
పరులు సతంబు గర్వమును బాపను ... జోరసీకతి ...
తరిజము దేర కౌశలము తీర్పగ చూపగ నెంచి కాంతులై
మఱుగుననున్నవారు నిజ మానుషవృత్తి దొలంకనీయకన్

సీ॥ ప్రకృతిజము దీని పాలింప నమయింప
ప్రభు డెవ్వడని పక్కు ప్రాజ్ఞులొకట
పుచ్చిపోయినయట్టి పూర్వ ధర్మంబుల
నెరవేలనని తెల్ప పరసు లొకట
మీ దేశమున విద్యలేదంచు వాదించ
మోదించు భేదాను వాదు లొకట
ప్రాజ్ఞుల విశ్వంబు పూజ్యంబు జేసున్న మీ
రాజ్యంబునందను పూజ్యు లొకట
కలిగి నానావిధ విచిత్ర చిత్రముగుచు
సనవరత భేదబుద్ధుల కౌతకముగ
ఒరగుచుండుట నాశ్చర్య భరతభూమి
వెలయుచున్నది విసుమయ్య కలిత పాణి

గీ॥ దివిజనాయకుడైదివిని దేవమీర
లలఘు కవితయటన్న మిమ్ము గనిపె
మాకదికి నడుగాగ నాలోకమంగా
గలరె? సత్కవులందేని కవియనుగ నున

చం॥ సరసమహోవికుంభవల ... పరిపూర్ణ పాండితీ
పరిణమత్పదేశము ... భాసిల ... రాజులన్యలా
నరణి పూజ్యమే ... గంబునవారు ... కవిరంటి ... నే
దరరశదీయ భాగ్యమున కన్యవిధంబు విచారగనయ్యెడిన్

గీ॥ అనిన నారదుండట్లన ... నార
... గవు లేవన్న పగిది
పాలసుడు ... సుల గాంచిజాలకల్లు
బలికనం ... నంచి నాడె!

కం॥ కవ్యాకృ ... కవ్
తెన్నన ... కాం ...
త్పనుల ... వ్రుల
... వ్యల్

ఉ॥ బమ్మెర పో తనాదికవి
... శ ...
లమ్మలు ... మెలను
... కవి ... వారు
నమ్మ ... ట్టెరా
... యామహా క్షిరే
శిమ్మన ... (దముది
సంశయము ... నుంటి వదిరా'

మ॥ అనుమానింపగ నేలనయ్య సురనా

థా! యొక్కమారట్టు శ
గనులన్ విశ్వవి గాంచనౌను త్రిజగ
త్కల్యాణ సంధానతా
ఘనవిద్వత్పతిభా విశేషమతులన్
శారద్య సాధోభులన్
కవమౌక్యవ్రమణి హీరచారులయుతో
శాంతాఖిలా శాంతులన్

గీ॥ నేయుఁనేటికి మింక శేష్టిలో శ
గుణధురీణత జెల్వరు, గోలకొండ
కవుల సంచిక గాంచిన కలత లెల్ల
దీర నిమది సంతృప్తి జేరుగాక

భగవత్ప్రార్థన

[భవానీసింగ్ ఠాకూర్—ఖమ్మంమెట్టు]

చ॥ ఘనుడొక స్వల్పునింటికి నా
కాశాక కార్యమున మీద బోవగా
బవిబడునేని యుక్తమగు
పాన్పులు గద్దియలంపు ముందుగా
ఘనుడెవు నీవు నా హృదయ
కంజమునన్ నివసింప నెంచినన్
విమలతలు నీకునర హగు
ప్రేమయు భక్తి యుబంపు మాధవా'

మ॥ వరరత్నాకరమున్కపట్టు సతియా
భాగ్యంపు సంపానీయా
సిరి బ్రహ్మాండము లెల్ల నేలుబతి ల
క్ష్మీనాథ నీకేంయినన్
గౌరతానంతయు లేదు నీకొసగ శ
క్యం బెవ్వడిచ్చాత్రి హృ
త్సరసీజంబును నీ పదద్వయము చెం
తన్ జేర్చి సేవింపుదున్

మ॥ తలపన్ నూరిని జొన్న హారము చే
తన్ బట్టి శ్రీకంబుగా
వలుపన్ నల్ప గపన్న గిల్లి మెఱసె
నన్ జొచ్చి నక్షేరకిన్
సుఖుపున్ గానటు నంటి మోక్ష పథమున్
జొప్పింప నన్నెంచినన్
జలజాతాక్ష మదీయ సన్మదముకా
ర్యంబందగా జేయవే

మ॥ పరదేశంబున నాకరీపలిష సం
పాదించి తద్ద్రవ్యమం
బరయా శాంబుధియాన ముఖ్యములకున్
బాల్సేని వెచ్చించి యీ
భరతోర్వీస్థలికేగు దెంచినటు లే
వం బెట్టులో సంస్కృతి
భరమున్ జెంది యదెట్టులో విడిచి లే
వా! నీకడన్ జేయుమన్

మ॥ విను మెప్పించపనట్టి వరల్ సకలయా
త్రా శాసంఘుల్ జని
చినికృష్ణుండనగా ఘనుండవగ వుం
స్త్రీ రూపముల్ బూనితిన్
నను నానాట్యకళావిశేషమున గ
న్నారన్ గనుంగొంటి నెం
చ్చినవో వాంఛలొసంగు లేనియెడ నీ
నింగారకున్ జాలరా

నిను నీరూపము లజ్జింపుము భవా
నినెంచు దాయంచు బ
ల్కిన రూపంబుల నామానంగల నీ
కేళంబు నాకిల కీ
ర్తిని గామింపనకీర్తియున్ గలుగు ది
గ్దేశంబులం దెల్లనిన్
ఘనమా సౌఖ్యము గోర గష్టమొదవున్
గష్టంబు నొక్కింతయై
నను నేనొంది సహింపజాలబగమా
సంగంబొ యింకేది యో
మనమారన్ గనశారి యీయుగద నే
రూపున్ రమానాయకా

అదృష్టము

ప్రయాగ కోదండరామశాస్త్రి

౧

ఆరని నానేను నరకపు సాగరమున
జీవిత పవిత్రయాత్రము జేయుచోడు
కనుల మూతపడుచుండ గాంచినాడ
శాకటికల్గినచోట చేరొందు లేమి!

౨

ఈ రహస్యమెఱింగి యేదేదే నాడ
నేని సర్వస్వమున్న విజ్ఞానమున్నె
కాని యదియును గడియలో గడచిపోయి
యేదొ అదతీతమైన సదిచ్ఛకలిగె

౩

మాయ జగమను వేదాంతిమాటలోని
మాయవంతయుఁ దెలిసితి మానసమున
ప్రణయ పావనజీవన ప్రభలలోని
ద్యుతిని యెఱుంగని యవివేకి యుక్తి యద్ది!

౪

అరిగిత్యక్త ప్రయత్నము కొరకు ప్రణయ
భావములముందు సావనత్వమ్మువెలయ
స్వర్గ నరకాలు లేని స్వాచ్ఛందబుద్ధి
న్యాయమె శరణ్యముగ దేవులాడుచుంటి

౫

వేతకొకకొమ్మ చిక్కెనో చిక్కుకున్న
జారిపడిపోయెనో అంధకారజలధి
కాలిపట్టును వదలి యుద్ధతిని బొంద
నెంచి — ఏమాయెనో తుద కెవ్వడెఱుగు!

గిరజాలన నీల్గోడగ

కవికొండల వేంకటరావు

కం॥ గిరజాలన నీల్గోడగ
పరపెంబడి శేచుచుండి స్నానంబున బల్
తెలుగుల ఫిరలుగొట్టుచు
నిరుపుగు భిక్షుకులు యుకకు లెక్కడుచేరన్

కం॥ ఒండొరులు లోతులోపడి
దండె మెడను హుంకరించి దాటించుచును
ద్ధంకులగు బండలవంగా
కొంద్రడు విరిగిపడగ, మునుకుచుండిరి' యోహూ'

ఆ॥వె॥ అండవారితలో! యక్కొ? యోడుదొకరు
పచ్చమట్టయెత్తు బొగుచాపు
నారికేళతయవు కూరిమి విడిదిగా
చెట్టుకింద పొయ్యి పెట్టినందు
ఎగయద్రోసి చితుకు లెక్కించి యొట్టని
మంటగాగ పెద్ద మంటికుండ
దాని పైనిబెట్టి తివలోన దసలోన
నూవాగోనెడు పొల్కి నూరకుండు
వాడు భిక్షమెత్తి బసలిన వారలా
కొను కొరు చూసెఁ గొతకి మునఁ
జూడదగినయట్టి తోడబుట్టుట బతె
బోంచివారు గాలి వీమకొలంది
ఒక్క నిముసమును సమడికేసు నన్నంబు
స్నానమాడువారు సరగ సరగ
వచ్చి తినగ జొచ్చి రచ్చటే పచ్చిక
పైని గూరుచుండ కోసగనుచు
రత్నకుండు దీవు దాక్షిణమందున
చల్లగాలి సాంధ్య సంగరించె

కీ. శే. యామిజాల శాయన్న శాస్త్రికవి జీవితసంగ్రహము

[వ్యాసకర్త—శిలిగం, జగన్నాథం]

ఈ కవిగారు వైదిక బ్రాహ్మణులు ఆపస్తంబ సూత్రులు విశ్వామిత్ర గోత్రులు ప్రయాగాదియులు వీరు ప్రథమమున హైదరాబాదు నగర సమీపమునం గల యామిజాలపాడు గ్రామకాపురస్థులు అనంతరము శ్రీ శ్రీ శ్రీ పాల్వంచ సంస్థానాధీశ్వరుల యాహ్వానముపై పాంతమున కేతెంచి యద్రంతోట గ్రామములో నివాసమేర్పరచుకొనియుండి రాజానుగ్రహమున సంస్థానమునందు పండితులుగా నుండెడివారు వీరికి సంస్కృతాంధ్రములం దసమాన పాండితీగరిమ గలదు. ఈ భయభాషలలో చక్కని కవిత్వము వ్రాసెడివారు వీరు రచించిన గ్రంథములు

౧ భద్రగిరి సీతారామచంద్రప్రభో శతకము

౨ భద్రగిరికావ్యమ్ (అముద్రితము)

ఈ రెండు గ్రంథములలో [శతకము] ముద్రితమైనది తాళపత్ర గ్రంథము, భద్రగిరికావ్య మింకను ముద్రితము గాకుండుట విచారకరము ఈ గ్రంథము త్వరలో ముద్రితమై ఆంధ్రుల కరకమలముల నలంకరించు భాగ్య మొదవజేయుటకా సర్వేశ్వరుని ప్రార్థించుచున్నాను

బహుగ్రంథ నిర్మాతయును భయభాషా కోవిదుండును గు **కీ॥ శే॥ యామిజాల వేంకటశాస్త్రి కవిగారీ కవిగారి పుత్రులేయని పాఠకు లెఱుంగుదురుగాక!**

శ్రీయామునజాల వేంకటశాస్త్రికవి జీవిత సంగ్రహము

గారు వైదిక బ్రాహ్మణులు ఆపస్తంబ సూత్రి శ్రీవత్స గోత్రము త్రియార్షేయము. వీరి కాపురస్థలము ... మందలి పాల్వంచ సంస్థానమునకు చెందిన ఉద్దండకోట గ్రామము. వీరి పితృపితామహులు హైదరాబాదు నగరమునకు పరిసరము నగల "యామునజాలపాడు" గ్రామమున నివసించుచుండెడివారు. శ్రీశ్రీ పాల్వంచ సంస్థానాధీశుల యాహ్వానము చే శ్రీకవిగారి జనకులగు పండిత నారాయణ శాస్త్రిగారు యీ ప్రాంతమునకు రాబడి సంస్థానమునందు పండిత స్థానమున నియమింపబడియుండిరి, తదాదివీరి వంశీయులందరు నిప్పటికిని ఉద్దండకోట గ్రామములోనే నివసించియున్నారు. కవిగారు తమ వయఃకాలములో కారణాంతరములచే హైదరాబాదు నగరమునకేగి అచట శ్రీరాజా కందస్వామిగారి అనుగ్రహములకు పాత్రులై వారికడ యుద్యోగమును నిర్వహించుచు, వారితో పాటు సకల తీర్థయాత్రలను సేవించియుండిరి. తీర్థయాత్రానంతరం తత్ఫలితముగ నీక్రింద పొందుపరచిన మహాత్మ్య గ్రంథములను రచించియుండిరి.

గౌతమీ మాహాత్మ్యము
భద్రాచల క్షేత్ర మాహాత్మ్యము
కాశీక్షేత్ర మాహాత్మ్యము
సేతు రామేశ్వర మాహాత్మ్యము
శ్రీశైల మాహాత్మ్యము
చిదంబరక్షేత్ర మాహాత్మ్యము
కాంచీ వరదరాజ మహాత్మ్యము
జగన్నాథ మాహాత్మ్యము
శ్రీరంగ మాహాత్మ్యము
హాలాస్య క్షేత్ర మాహాత్మ్యము
కాళేశ్వర మాహాత్మ్యము
కాళహస్తీశ్వర మాహాత్మ్యము
యామునజాల స్తోత్రము
ముకుందమాల (పద్యములు)
ఆంధ్ర బాలరామాయణము
భజగోవింద పద్యములు
సకలార్థ ప్రదీపిక
మహాసప్తాహ మహోత్సవ పుణ్యకథ
ఆంధ్రకౌలామృతము
నరసింహ శతకము (అముద్రితము)

యీ గ్రంథములన్నియు ముద్రితములైనవి. ఇవిగాక యింకను గొన్ని చాటుపద్యములు మొదలగువవి గలవు. బహుగ్రంథ నిర్మాతయు, నుభయభాషా ప్రవీణుడునగు శ్రీకవిగారు (సుమారు తమ యెనుబదవయేట) సౌమ్యసం॥ర కార్తీక శు॥ ... పౌర్ణమి ... దేహమును వీడి యశశ్శరీరమును గైకొనిరి.

యీ కవిగారి మనుమలగు బ్ర॥ శ్రీ యామునజాల వేంకటశాస్త్రిగారివద్ద పదుగ్రంథముల ముద్రణ ప్రతులన్నియు గలవు గాని మిగుల జీర్ణావస్థలోనికి వచ్చుచున్నవి. వీనికి పునర్ముద్రణభాగ్య మేనాటికైనను కలుగునో కలుగదో చెప్పజాలము. ఏదియెట్లైనను ఒక్క ముద్రణ ప్రతిమాత్రమే మిగిలియున్న "ఆంధ్రకౌలామృతము" అయినను పునర్ముద్రణ భాగ్యము నందినచో బాగుగనుండును. కవిగారు పదునాలుగు సంవత్సరములు విశేషపరిశ్రమచేసి రచించినగ్రంథము విస్మృతి వాఙ్మయములో విలీనము కానుండుట మిగుల శోచనీయాంశము. కనుక కవిగారి మనుమలగు బ్రహ్మశ్రీ యామునజాల వేంకటశాస్త్రిగారుగాని లేక భాషాభిమానులగు మహాశయులెవ్వరైనగాని, ఆంధ్రకౌలామృతము ను ముద్రింపజేసి ఆంధ్రులకు, ఆంధ్రభాషాయోషకును నత్యంతోపకార మొనర్చుట సముచితమని నవినయముగ మనవిజేయుచున్నాను.

షరా — స్థలవిసర్జనచే నకవి జీవితము మిగుల క్లుప్తముగా వ్రాయనైనది. వీరి జీవితవిశేషములను, గ్రంథపాశస్త్యమును గురించి ముందు పత్రికా పాఠకమహాశయులకు విన్నవించుకొనగలనని మనవి.)

భగవాన్‌లాల్ నారాయణజీ అత్తరు వ్యాపారము

పచ్చీకమాన్ హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు కుంకుమపువ్వు చాయిసబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును.

జాబులు

సమకాలికాభిప్రాయము

("హైదరాబాదు బులెటిను" పత్రిక)

ప్రభుత్వమువారు అమితముగా వ్యయము చేయుచున్నప్పటికిని స్త్రీవిద్య ఏరాష్ట్రమున ఎక్కువ అభివృద్ధి పొందలేదో, ఆటిరాష్ట్రమునందు నాలుగైదు సంవత్సరముల క్రింద విద్యావంతులగు ప్రజాహిత కార్యతత్పరులగు వారిచే ప్రారంభింపబడిన బాలికలయున్నత పాఠశాల (సుల్తానుబజారు) ఆశ్చర్యకరముగ వృద్ధిగాంచినసంగతి ఉత్తమ కార్యములకు కలుగువిజయమును ప్రదర్శించుచున్నది. బాలికలయున్నతపాఠశాల ఈ రాజ్యములోని పౌరులు గర్వపడదగిన సంస్థయైయున్నది. మొట్టమొదటసంగతేమనగా — అది కేవలము అధికారేతరులచే నడుపబడుచున్నది. దీనికగుచున్న వ్యయములన్నియు చందాలమూలమున వసూలగుచున్నవి. రెండవవిషయ మేమనగా విద్యార్థినులకు వారివారి మాతృభాషలో ఉన్నతవిద్యగరుపుటకై ... దంబోధనమున్న కొద్దిసంఖ్యగల సంస్థలలో నిది యొకటియైయున్నది. ఇట్టి దారియందు యువజలకై కాలేజి తరగతుల ఆరంభించుట ఎంత ఆభినందనీయమో, ... ర్యకరమునునైయున్నది. నైజాము కాలేజిలో అప్పుడప్పుడు యువతులు చేర్చుకొనబడుచున్న సంగతి నిజమే అయినను కేవలము స్త్రీలకొరకు స్థాపింపబడియున్న కాలేజి ఈ రాజ్యమంతటను కలసి ఒకటియే — నాంపల్లి యూనివర్సిటీ కాలేజి మాత్రమేకను. ఇంకొక కాలేజి స్త్రీలకు అవసరమే లేదనియభ్యంతరపెట్టుటకు వీలులేదు. ఇంతేకాదు హైదరాబాదునందు స్త్రీవిద్యాభివృద్ధికై యెంతశ్రద్ధమాత్రము తక్కువయేయని మాత్రమేగాదు ఈ రాష్ట్రమున స్త్రీవిద్యాభివృద్ధికి అటంకములు వివిధముగా నెన్నియోయున్నవి. ఇటీవల ప్రకటింపబడిన ఉస్మానియా విశ్వవిద్యాలయపు నివేదిక చూచినచో స్త్రీలకళాశాలయందు విద్యార్థినులసంఖ్య ... మాత్రమైయున్నది. దీనిలో గల నున్న జనాయు ఇంటునగాడియుటు తరగతులనే యున్నారు. దీనికి కారణము ద్రవ్యాభావమేయని చెప్పవచ్చును. ... ఈ కాలేజికొరకు సంవత్సరమునకు ... రూపాయలను వ్యయపరచియున్నారు. ముఖ్యముగ నిజాముప్రభుత్వమువారు అధికతమ సమాజమగు నిరక్షరాస్యతా బాధ్యత మా ప్రమండలపుడు, మంచిపనిచేయుచున్నదియని ... ధనసహాయము ఎక్కువ యొనర్చవలె. ... దాని మాటిరి, దర్యాప్తుమున ... ప్రభుత్వము వారిది గాని ... యొక్క ... అభివృద్ధిగాంచిన ... బాలికలయున్నతపాఠశాల (సుల్తానుబజారు) తప్ప కాలేజితరగతులు తెరువబడననాడే అయినను విద్యార్థినులు ప్రవేశము పొందుటను బట్టిచూచినగా తగిన ద్రవ్యసహాయము లభించినచో నిది స్థానిక సంస్థలలో ఉత్తమవిద్యాదానము చేయు పాఠశాలగా పరిణమించగలదనుట నిర్వివాదాంశము. ఈ పాఠశాలకు జతపరచబడిన రెడ్డిబాలికల వసతిగృహము శ్రీరాజా వేంకటరామారెడ్డి బహద్దరుగారి పోషకత్వమున స్థాపింపబడి జయప్రదముగా సాగుచున్నది. శ్రీరాజాబహద్దరుగారికి కృతజ్ఞతకలిగియుండని ఏసత్కార్యమును ఏయుత్తమసంస్థయును లేనేలేదని చెప్పవచ్చును. శ్రీవారే బాలికలయున్నతపాఠశాలను హృదయపూర్వకముగ ఆదరించి పోషించుచున్నారు. ఆంధ్రమేకాక ఇతరమాతృభాషల బాలికలుకూడ లాభముపొందుటకుగాను మహారాష్ట్రము ... ఏర్పాటుకూడ చేయబడినది. ధనసహాయము ఎక్కువగా లభించినచో కన్నడము, ఉర్దూ భాషలుకూడ ఈ పాఠశాలలో నేర్పవీలు కలుగగలదు. దీనిని స్వార్థరహితులగుకొందరు నడుపుచున్నారు, దీనిని వృద్ధిమార్గమునకు దెచ్చుట యనగా కావలసినదొక ద్రవ్యసహాయమే. ఇంతవరకు ... సహాయముచేసియే దీనిని నిలువబెట్టినారు. అట్లే ముందును నిలవబెట్టగలరు. ఇకముందు ప్రజలుచేయుచున్న ఎనికి తోడ్పాటుగా ప్రభుత్వమువారు ద్రవ్యము ... ఇత్తురను విశ్వాసముతో మేము వినయపూర్వకముగా మహోన్నతవహించిన నిజాము ప్రభుత్వము వారిని, ఈ పాఠశాలయెడ సానుభూతితోగూడిన దృష్టినిబరపుటకై మరిమరి ప్రార్థించుచున్నాము.

కోలీ [ముతరాచ] పై నప్రతిదాడి

ఆదిలాబాదజిల్లా నరసాపురము సమీపముగ్గలదనము అను గ్రామములోని భోజాఅను కోలీపైన సమీపమందున్న అడవిలో పులివచ్చిపడి గాయపరచెను. ఇమలతోలాహలమువిని పారిపోయెను. కాని ఆకాట్రయంతయు గర్జించుచునేయుండెను. మరునాడు దానిని చంపయత్నించిరికాని దానిజాడలేదు. మరొకఅడవికి పలాయనముచేసినదేమో.

విద్యాశాఖలో అనవసర వ్యయము

౨౨-౧౨-౪౩ వ నాటి రహబరెదకన్" అభిప్రాయము

* * * * *

నిజామతు తాలీమాతు కార్యాలయములోని అనవసరములగు హెచ్చుఖర్చులు బరువునుతగ్గించిన పక్షమున చిన్నచిన్న విద్యాసంస్థలకు ఎత్తివేయవలసిన పనియేయుండదు. నాజముసాహెబుగారు మొదటమొదట నొకసారి తమ కార్యస్థానములోని యొక ఉద్యోగము రు ౫౦౦ నుండి౧౨౦౦ వరకు జీతముగలదానిని తగ్గించుచు ఇట్లనిరి "నా కార్యాలయములో పెద్ద పెద్ద జీతములుగల నౌకరులు అనవసరము. నేను ౩౦౦ నుండి ౫౦౦ రూపాయలవరకు జీతముగల మదద్గారులతో పనిజరుపుకొనగలను" కాని అనుభవమువలన మాకుకానవచ్చునదేమనగా ఎదివరకున్నదానికి ఎక్కువమంది పెద్దజీతములవారు యిప్పుడు వారికార్యాలయములో గుమిగూడినారు. ఇట్టివారి సంఖ్య యింకను పెరుగుచునేయున్నది. ఇటీవలనే ౫౦౦ మండి ౮౦౦ రూపాయలజీతముగల యొక యుద్యోగి బయటిపనిమీద నియోగింపబడినాడు. కానిఅతనికి అయుద్యోగమునకు నలయుసామర్థ్యము లేనందునకాబోలు, నాజిముగారి కార్యాలయములోని "ఫస్టుగ్రేడు" ఉద్యోగియొకడు అచ్చటికిపంపబడి, అతనినిమదద్గారుగా రప్పించుకొనియున్నారు. కాలేజి నుండి బయటపడిన కొత్తవాడు నజామతుదఫ్తరములో ప్రత్యేకసామర్థ్యముతో పనిజరుపగలడనుకొని రప్పించుకొనిరో మరూహ్యముగానున్నది. దఫ్తరములో ఇదివరకున్నవారెవరును బయటిపనికార్యము ను ఈకొత్తయాడా నిర్వహించును?

మొత్తముమీద మా సూచనయేమనగా — తాలీమాతు (విద్యాశాఖ)వారు దేశముయొక్క యథార్థమగు అవసరములేవో తెలిసికొందురుగాక! అక్రమముగా వ్యయమగుద్రవ్యమును మిగిలించుదురుగాక! సక్రమముగా వ్యయపరచుదురుగాక!

* * * * *

జిల్లాలవార్తలు

తాళమువేసిన యింట్లో యిల్లాలు కాలిపోవుట

[విలేఖరి]

ఆసిఫాబాద ౨౧-౧౨-౪౩

ఆసిఫాబాదయందలి ఆసురపురమను వీధిలో నొకవైశ్యశిఖామణిగలడు. వీరికి రాజయ్య యను నొక దేవ్రుడుడు ఈతని యింటికిమిద్దె (ఒకఅంతస్తుకలయిల్లు) యనిపేరు. అది టీనురేకులతో కట్టబడినది. చ॥ ౨౦అబానసం౧౩౫౩ వ సంగ శనివారముదయము ౧౧ఘంటలసమయమున నాతని మిద్దెమీదినుండి గుప్పుగుప్పుమని పొగవెడలుచుండెను. ఇదేమిటివింతయని జనులు గుమిగూడి చూచువరకు మిద్దె యగ్నిదేవునిపాలైపోవుచున్నది. కాని మిద్దెమీదనుండి మాత్రము జనులు గుమిగూడుటకు మొదలుపెట్టినవారో యేమోయున్నటుల నొకగొప్ప యార్తధ్వని వినవచ్చినదట. అప్పుడు కొందరు పుణ్యపురుషులు పైననెవరోయున్నారనితలంచినరవాజదీయ యత్నించనది వెళ్లుట దుస్సాధ్యమైయుండెను. యిదేమిటి యాశ్చర్యమని గడ్డపారలతోగూడ పొడిచిరిగాని నది చెల్లకుండెను. అప్పుటపోలీసులుగూడయుండిరి. వారు బాడిపెలతో తలుపులు పగులగొట్టిచూడ నా దరవాజలో నేలచున్న గార్లకోడలు అగ్నిచేదహింపబడి మృతినొందియుండెను. ఆటేశవమునుజూచి ఎటుజూచినను ఏడ్చువారేగనిపించిరి. పోలీసువారు పంచునామా చేసి దహనసంస్కారమునకు కొజాపించిరి. విచారణగూడ జరుగుచున్నది.

విశాఖపట్టణాంధ్రభాషానిలయ పునరుద్ధరణ

[ఒకవిలేఖరి]

నేలకొండపల్లి, ౨౨-౧౨-౪౩ —

మహాశయా!

భూగిరిపురవాస్తవ్యులగు శ్రీసీతారామచంద్రవిలాసనాట్యమండలివారు ఇదివరకు జీర్ణమైనట్టి గ్రంథాలయమును పునరుద్ధరించువాంఛయముచే ప్రప్రథమమున కొంతసొమ్ము, ధాన్యమూ వసూలు చేసి భాద్రపద శు॥ ౪ ల ప్రభృతి భాద్రపద

[illegible] కులగుర్తింపు వలసిన [illegible] మంగళవాయిద్యములు మున్నగువానితో ఊరేగింపుగా వెళ్ళి భాద్రపద శు॥ ౧౨ బ్రాహ్మణసమారాధన చేసి బ్రాహ్మణ వైశ్యజాతులవారికి [illegible] భాద్రపద శు॥ ౧౪ [illegible] క్రమము కొనసాగుచున్నది [illegible] గ్రామప్రదక్షిణ పూర్తి గావించి, భజనలు స్వస్తి వేదఘోష మున్నగువానితో పహారాత్రి ౯ గంటలవరకు జరిపి గ్రామకార్యము [illegible] పలికి [illegible] ఈ సంవత్సరము [illegible] ౫౦ మంది [illegible] [illegible] ప్రయత్నములు జరుపుటకు యువకులు కృషి చేయుచున్నారు. ఇదివరకు [illegible] మార్పులు [illegible] గ్రంథాలయము [illegible] అభ్యున్నతి [illegible] ఆశించుచున్నారు.

వకీలుభార్యకు వాతలు

(విలేఖరి)

అమ్మరి:—

ఒక విశ్వబ్రాహ్మణ వకీలుగారు దాదాపు రెండుసంవత్సరముల క్రిందట తెలగవిశంతు కన్యను సుమారు ౫౦౦ వి లువగల నగలతో సహా తెచ్చి తీసుకొని వచ్చెను. పాపమా యిరంతువు చాల యోగ్యురాలు, [illegible] ప్రవర్తించుచున్నదని గ్రామములో ప్రసిద్ధి. తల్లిదండ్రులను అన్నదమ్ములను కులమును వదలిపెట్టిన యీ యోగ్యను ప్రతిరోజు రాత్రిపూట బాగా త్రాగి చావుదెబ్బలు కొట్టువాడని వాడుక యెక్కువగానున్నది. బహిరంగ ప్రమాణములు (వివాహము) జరుగకపోయినను, పతిభక్తి గాపుట స్త్రీ సహజధర్మమని యెంచి ఈయమాయకురాలు వకీలుగారి అకృత్యములను [illegible] ౧౫-౧౦-౩౮ రాత్రి వడిస్నూనం గరిం చుకొని వచ్చి శరీరస్వస్థతలేక పడియున్న యామె కాళ్లు చేతులు మంచముపట్టెలకు పగ్గముతో అంటగట్టి చీర పూర్తిచేసి, అదివరకు పొయిలో కాలపెట్టిన గరిటెను తీసుకొనివచ్చి మర్మస్థానమున బెట్టుచుండగా కరులుటవే అచోట బాగా కాలి, లోని పెంట్లి విశరీరము కమలిపోయినదట. యింతటితో పూర్తికానక, చేతులకు తొడలకు గరిటెనంటించి మరల గరిటెకాల్చి తీసుకొనిరాగా ఏమిలనో నోటిలో దోపగుడ్డను నూడతెలిసి కేకలువేయగా, పలువురువచ్చి విడిపించిరని వినుచున్నాము. ఉదయమే వెళ్లి జనాబు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారితో చెప్పుకొనగా, వారువెళ్లి వకీలుగారికి చెడివేసి గ్రామములో త్రిప్పిరట. నీపూటకాపూట స్త్రీ మరణించునదని వదంతి వినవచ్చుచున్నది. ఇంతవరకు కంఠము వరకు జీవము నిలిచియున్నాదట. ఈ మెకిద్దరు చంటిపిల్లలున్నారు. పరమేశ్వరుడు ఆచంటిపిల్లల భావిజీవితము నెటులజరుప నిశ్చయించినాడో తోచకున్నయది.

ఉంపుడుకత్తె హంతకునికి ఉరిశిక్ష

గుజాయుట్ బీ బీదరుజిల్లాలోని [illegible] దగు దేశముఖు భార్య దేశముఖ్ భార్యనువిడిచిపెట్టెను. సుజాయుట్ బీ హైదరాబాదులో కాలక్షేపము చేయుచుండెను. ఈ మెకుమార్తె తండ్రి తదనంతరము తల్లితోపాటు హైదరాబాదులోనే నివసించుచుండెను. ఈమె వయస్సు ౧౭ సం॥లు రఘువుద్దీన్ అనువానితో సుజాయుట్ బీతోనే కాలము గడుపుచుండెను.

ఇంటినిఖాళీ చేయవలసినదని సుజాయుట్ బీ రఘువుద్దీన్‌కు నోటీసిచ్చెను. రఘువుద్దీన్ ఇంటినిఖాళీ చేయక కలహించుచుండెను. సుజాయుట్ బీ తనఆస్తినుండివచ్చిన ధనమును తీసికొని హైదరాబాదువచ్చిన కొన్నాళ్లకు కొన్నిదినములు తల్లి పిల్ల కన్పించకుండిరి. పోలీసువారు అనుమానించి విచారణ ప్రారంభించిరి. వీరితో కాపురము చేయుచు ద్రవ్యమును పెనక ముందుచూపుక ఖర్చుపెట్టుచున్న రఘువుద్దీనును పోలీసువారు అరెస్టుచేసిరి. [illegible] నేరము. రఘువుద్దీన్ నేరము తల్లి పిల్లలిద్దరిని హత్యగావించి, పాతిపెట్టెనని పోలీసువారు [illegible] హైకోర్టువారు రఘువుద్దీన్ దోషియని నిర్ధారించి [illegible] ఉరిశిక్ష విధించుచు ప్రకటించిరి —

„ఉరిశిక్ష విధింపబడిన [illegible] చాలకాలము వరకు ఉరితీయకుండుటవలన [illegible] నేరము చేసిన రఘువుద్దీను [illegible] సర్ [illegible] సర్ జడ్జి [illegible] ఏకీభవించుచున్నాము. [illegible] ౧౭సం॥ వయస్సుగల యీ [illegible] రఘువుద్దీన్ [illegible] నేరము నకు వీనికి ఉరిశిక్షవిధించుచున్నాము. [illegible] త్వరగా పంపాదరచు చేయవలసి యున్నదని మేము ప్రభుత్వమువారికి [illegible] గావించుచున్నాము.”

రాయచూరులో కాలిష్యాని కరువు

అధికారుల శ్రద్ధ

రాయచూరు [illegible]

అర్ [illegible] గారు [illegible]

బ్రిటిషు సామ్యము

రాయచూరులో పెద్దలు ఈసామ్యము అనేకసంవత్సరములనుండి రాయచూరుజిల్లాలోను, గుల్బర్గాజిల్లాలోని షాపూరు, సోరాపూరుతాలూకాలలోను వాడుకలోనున్నదని చెప్పుచున్నారు. అక్కడి [illegible] సామ్యము ఎంతకాలమునుండి అమలులోనున్నదో తెలియుటలేదు. [illegible] [పూర్తి వి సగమువి పాతికవి ఎనిమిదవ భాగమువి] రూపాయలు, రూపాయలో భాగములు, అన్నిరకముల [illegible] నోట్లు వాడుకలోనున్నవి. [illegible] రెండుకరకముల [illegible] లు ఉపయోగించబడునో అక్కడి మార్కెటులోను క్రయవిక్రయములలోను బీదరైతుకు నష్టముకలుగునని అనుభవసిద్ధము. ధరను హెచ్చుతక్కువలులేకుండ యుంచకలిగినను [illegible] రకములు [illegible] అట్టికరెన్సీ నోట్లలో నిరసించుజనులును అధికారులును [illegible] రకమనువును రూపాయకు ౧౬౯ రంకువ కలాయకొని [illegible] లతో కావలసినవస్తువులను కనుగొనవలసివచ్చుట ఎంతకష్టమో చూడుడు. కల్దారుసామ్యమును ఎక్కువగా ఉపయోగించుచున్న రైతులకును ఉద్యోగులకును ఎంతకష్టమో గమనింపుడు. ఈ రాయచూరు ప్రాంతమునకు ఎవరైనను మార్పుజరిగినచో వారు ఏమిరాతమునకైనను కలదే ఈ శిక్షయని తలచవలసివచ్చుచున్నది. ఈ యోగము తీసివేయుటకై రాయచూరు జిల్లా తాలూకాదారు అహమదఖాను గారు సర్వవిధముల ప్రయత్నించుచున్నారు. వారు గుల్బర్గా [illegible] సూబేదారుకు స్వీకరించుటకు అభ్యంతరము లేదని వినుచున్నాము. అప్పటికిని రాయచూరుజిల్లావారికి [illegible] సూబేదారు సా॥ యీవిషయమును దృష్టిలోనుంచుకొని బీద రైతులను వారికష్టములనుండి ఉద్ధరించగలరని మా ఆశ.

లాంపూరు వ్యవసాయపు ప్రారంభవనము

[illegible] రూ ౭౦౦౦లు అగునని అంచనా వేయబడినది. ఇందులో ౧ వామయొనాజింగారి భవనము, ౨ వారి కార్యాలయము, ౩ ఫారం మొహతెమీంగారియిల్లు ౪ ఫారంమదద్గార్ మొహతెమీంగారియిల్లు, ౫ ఇన్‌స్పెక్టరుగారియిల్లు ౬ పనిచేయువారిండ్లు మరియు ౭ పశువుశాలల పని పూర్తికావచ్చుచున్నది.

శ్రీభారతధర్మోద్ధారక భజనసంఘ చతుర్థ వార్షిక నవరాత్రోత్సవములు

లాలాగూడ రైల్వేయూనియన్ ఆఫీసు సమీపమున యున్న పై సంఘభవనమున శ్రీభవనామసం॥ భాద్రపద బ॥ ౯ శుక్రవారము ది ౨౯-౯-౧౯౩౮ సం॥ మొదలు భాద్రపద బ॥ ౧౫ ఆదివారము ది ౭-౧౦-౧౯౩౮ సం॥ వరకు పై సంఘచతుర్థవార్షికనవరాత్రోత్సవము యీ క్రిందనుదహరించిన కార్యక్రమములననుసరించి జరుపబడును —

- ౨౩-౯-౩౮ శుక్రవారము (భజన) సాయంత్రము ౫ గంటలకు సహస్రనామార్చనపూజ మరియు రాత్రి ౯ గంటలనుండి సీతారామాంజనేయభజనసమాజము లాలాపేటమరియుగురుభజనసమాజముల కొజాగిర వారిచే
- ౨౪-౯-౩౮ శనివారము [హరికథ] రాత్రి ౯-౩౦ గంటలనుండి శ్రీయుత విద్వాన్ యం అంగముత్తుగారిచే భక్త చాకొమిలే చరిత్రము చెప్పబడును
- ౩౦-౯-౩౮ ఆదివారము (పాటకచ్చేరి) రాత్రి ౮ గంటలనుండి శ్రీయుత కె వి వెంకటరామన్ గారిచే
- ౧-౧౦-౩౮ సోమవారము (భజన) రాత్రి ౯ గంటలనుండి శ్రీజగదీశ భక్త సమాజము అఫజల్‌గంజ హైదరాబాదువారిచే
- ౪-౧౦-౩౮ మంగళవారము [పాటకచ్చేరి] రాత్రి ౮ గంటలనుండి శ్రీయుత యం గోపాలచార్యులవారిచే జలతరంగ్, ఫిడేలు, బుల్ బుల్ తరంగ్ వాద్యములను వినిపించగలరు
- ౫-౧౦-౩౮ బుధవారము [భజన] రాత్రి ౯ గంటలకు శ్రీఓంకార త్ర్యంబకేశ్వరభజనసమాజము అఫజల్‌గంజ హైదరాబాదు
- ౬-౧౦-౩౮ గురువారము [పాటకచ్చేరి] రాత్రి ౮ గంటలకు శ్రీయుత కత్తుల క్రిష్ణారావుగారిచే
- ౫-౧౦-౩౮ శుక్రవారము [భజన] రాత్రి ౯ గంటలనుండి శ్రీశివభక్త సమాజము మ్యాకలబాడ హైదరాబాదు
- ౬-౧౦-౩౮ శనివారము [హరికథ] రాత్రి ౯-౦ గంటలనుండి శ్రీయుత కత్తుల క్రిష్ణారావుగారిచే సతిసావిత్రి చరిత్రము చెప్పబడును
- ౭-౧౦-౩౮ ఆదివారము [అన్నదానము] పగలు ౧-౨ గంటలనుండి జరుపబడును, మరియు సంఘము వారిచే భజన

జాఫరాబాదులో బడి నెత్తివేయుట కాజ్ఞ

తీసివేయగూడదని ప్రజల ఆటంకము

ఔరంగాబాదు జిల్లాలో జాఫరాబాదు అను గ్రామమున్నది. అది జాగీరు [illegible] జాగీరు [illegible] ఏ పాఠశాలయును లేదు. [illegible] ఈ గ్రామములో ౧౩-౧౪ సంవత్సరముల క్రితము ఒక లోకల్ఫండు పాఠశాలను సర్కారువారు పెట్టిరి. అంతటితో పూరయకే ౧౩౪౦ ఫసలీతో దానిని మాధ్యమికపాఠశాలగా వృద్ధిపరచిరి. జాగీరు [illegible] సర్కారు పాఠశాల ఉండగూడదను [illegible] ఇప్పుడు విద్యాశాఖకు [illegible] కము వచ్చినందున దానిని కారణముగ ఎత్తివేయుటకై ఆజ్ఞ ఇచ్చినారట.

పదునాలుగేండ్లవరకు విద్యామృతమును అనుభవించిన గ్రామవాసులు „తెల్విచ్చి [illegible]” అని విద్యాశాఖాధికారులతో మొరపెట్టుకొనుచున్నారు. వారనసంగతి ఏమనగా —

„మనసర్కారువారు పరదేశములలోగూడ విద్యాభివృద్ధికి ద్రవ్యమిచ్చుచున్నారే! అట్టిస్థితిలో దేశీయులమగు మాకు విద్యాబోధనముచేసి ఏల ఊడగొంజగొనుచున్నారు!”

మరియొక వాదము ఏమనగా — ఇటీవల సెలవినమూక క్రిందనే ఈ గ్రామమున నొక సర్కారు వైద్యశాల [జాగీర వారిదికాదు, ఖాల్సావారిది] స్థాపించినారట. „జనుల శారీరకారోగ్యమునకై ఖాల్సానుంచి ద్రవ్యసహాయము చేయవచ్చును గాని మానసిక వ్యాధుల నిర్మూలించు విద్యాశాలను ఏల ఎత్తివేయుచున్నారయ్యా” అనునదియే ఆవాదము.

ఇందలి న్యాయాన్యాయములను ప్రభుత్వమువారు విచారించవలసియున్నది. జాగీరు గ్రామములవిద్య ఆరోగ్యముల రక్షణము ఎవరికర్తవ్యము? ఖాల్సావారిదా? జాగీరుదారులదా? ఖాల్సావారిదే అయినయెడల, పాఠశాలను ఎత్తివేయకూడదు. జాగీరువారిదే ఆయెదరా? మొదట ఎందుకు స్థాపించిరి? స్థాపించిన అధికారియెవరు? నిలిపియుంచిన అధికారులెవరెవరు? ఇప్పుడు వైద్యశాలపెట్టించిన అధికారియెవరు? ఈయంశములు విచారించి స్పష్టముగా నిర్ణయించినగాని క్రిందియధికారుల అవకతవకలు సమసిపోవు.

స్థానిక వార్తలు

బాలికలఉన్నతపాఠశాల

సుల్తాను బజారు

గత శుక్రవారమునుండి పాఠశాలాభవనమున కాలేజి మొదటి పంక్తి తరగతి ప్రారంభింపబడినది. గతవత్సరమున మెట్రిక్యులేషనులో కడతేరిన ౫ గురువిద్యార్థినులను ఈతరగతిలోచేర్చి వీరు విశ్వవిద్యాలయపు ౧౯౩౯ ఏప్రిలులో జరుగబోవు పరీక్షకై చదువుచున్నారు. ఒకరిద్దరు ఎం ఏ గారు అధ్యాపకులుగాను పనిచేయుచున్నారు.

శ్రీయుత సత్తూరుగారు

పునహానగరమున నివసించు విఖ్యాతప్రజాహితత్పరులగు ఆంధ్రులు శ్రీయుత లక్ష్మణరావు సత్తూరుగారు గత శుక్రవారమునాడు ఈపాఠశాలకరిగించిరి. రెడ్డిబాలిక వసతిగృహమును పరిశీలించిరి. ఈ సంస్థను శ్రీరాజా వెంకటరామారెడ్డి బహద్దరుగారి పోషణము క్రింద పొందుచున్న అభివృద్ధినిగూర్చి సంతోషము వెల్లడించిరి. పాఠశాలలోని బాలికలను, ఉపాధ్యాయులనుగూర్చి వారికి స్త్రీవిద్యాభివృద్ధియొక్క ఆవశ్యకమునుగూర్చియు బోధించి యుండిరట. జనినబాలికలు యువతులై గ్రామములలోని నిరక్షరురాండ్రకు తమసోదరీజనమును విద్యావంతులుగా చేయవలసిన భారము [illegible] ప్రబోధించిరి. అంతకుముందే [illegible] వారు మాలాలంకృతులుగా చేయబడిరి. పాఠశాలప్రధానోపాధ్యాయులుగారు పాఠశాలయొక్క చరిత్రను గమనిక వారికి వినిపించిరి. పాఠశాల కార్యనిర్వాహకవర్గముపక్షమున శ్రీ సత్తూరుగారికి వందనములర్పింపబడినపిమ్మట మిగతదినము బాలికలకు ప్రధానోపాధ్యాయులు సెలవొసగిరి.

మహారాష్ట్రతరగతి

[illegible] మెట్రిక్యులేషనుతరగతిలో కొందరు బాలికలు ప్రవేశించి రాబోవుపరీక్షకై సిద్ధపడుచున్నారు. వీరికిమాతృభాష (మహారాష్ట్రము) తరగతిపట్టున తగినవిధముగా నేర్పుటకుగాను ఒకమహారాష్ట్రపండితుని ఏర్పాటుచేయబడినది.

గైర్ముల్కీకి అవురంగాబాదు సెషనుజడ్జి పదవి

ఈపదవిపైన నవాబ్ సర్ బలంద్‌జంగ్‌బహద్దరుగారి కుమారుడగు మౌ మహమూదుల్లాసాహెబ్‌గారు నియోగింపబడి నారని తెలిసినది గైరుముల్కీలగు వీరిని మొట్టమొదట ఈ పెద్దయుద్యోగముపై నియమించుట ముల్కీ అధికారులగువారికి మనస్తాపముగానున్నదట

మాడలు (అదర్శ) పైమరీస్కూలు

నగరములోని యీపాఠశాలను మిసెస్ ఆస్కురు, శేక్ హైదరీ, మిస్టర్ హేట్ గార్డుచూచి ఆనందించిరి

తుంగభద్ర ప్రాజెక్టు సమాలోచనము

రాబోవునెలలో బెంగుళూరులో ఈప్రాజెక్టు విషయమున సమాలోచనము జరుగనున్నది దానిలో పాల్గొనుటకు గాను ౨౫ సెప్టెంబరునాడు నవాబ్ ఆలీ నవాజ్‌జంగు(చీఫుయింజనీరు)గారు వెళ్లెదరు బొంబాయి, మైసూరు మద్రాసు ప్రతినిధులుకూడ ఈసమాలోచనములో చేరియుందురు ఇది వరుసగా వారముదినములవరకు జరుగునని యూహించబడుచున్నది మన నవాబుసాహెబ్‌గారు వారముతరువాత నగరమునకు తిరిగివచ్చెదరు

పురపాలకసంఘ సభ

ఆదాయవ్యయపత్రము (మువాజనా) నిర్ణయించుటకుగాను ౨౭ ఆబాన్‌నాడు ఉదయము ౧౧ గంటలవేళ సభజరుగును

ఉస్మానియా విశ్వవిద్యాలయమునకై బస్సులు

విద్యార్థులసౌకర్యమునకై ఈ క్రిందివిధముగా బస్సులు నడుపబడును —

ఉదయము ౯ గం ౫-౧౦, ౫-౨౦, ౫-౩౦, కు గుల్జారుహౌజునుండి బస్సులువెడలి ౧౦ గం ౫-౪౦, ౫-౫౦, ౧౧, గంటలకు యూనివర్సిటీ మందిరమువద్దకుచేరును

సాయం ౯ గం ౪-౨౦ ౪-౩౫, ౫ కు యూనివర్సిటీనుండి బయలుదేరి ౧౦ గం ౪-౫౫, ౫-౫, ౫-౩౫ కు గుల్జారుహౌజువద్దకువచ్చును

గుల్జారుహౌజునుండి విశ్వవిద్యాలయము వరకు బస్సు ఈ క్రిందదారినవచ్చును —

గుల్జారుహౌజు, అఫ్జలుగంజు, ఆబిద్‌షాపు, రెసిడెన్సి అడ్డిగిమెట్టు, అక్కడినుండి లాలాగూడా, సికింద్రాబాదు వెళ్లును

ధరలు

గుల్జారుహౌజు, అఫ్జలుగంజు నుండి యూనివర్సిటీ	వరకు	అణాలు ౩
ఆబిద్‌షాపు, రెసిడెన్సినుండి	,,	౨
చిన్నలింగంపల్లి, అడ్డిగిమెట్టు క్వారంపునుండి	,,	౧

వనియంబాడీ రాయబారులకు విందులు

ఇదివరకు జరిగినవిగాక ఈరాయబారులకు క్రింది మహాశయులు విందులుచేసిరి. —

౧ మనప్రధాన మంత్రిసత్తములు

౨ మౌ అబ్దుల్ జలీల్‌సాహెబుదద్దారుఆఫ్నాష్(వజీఫా)

౩ నవాబ్ లుత్ఫుద్దౌలాబహద్దరుగారి సోదరులగు నవాబు అక్రమార్దీన్‌ఖాన్‌సాహెబ్

ఈరాయబారమువారు స్వగ్రామమునకు వెళ్లినారు, అయినను వీరువచ్చినకార్యమేదో దానిలో నెంతవరకు విజయముగాంచిరో, తెలియదు ఇంతకుపూర్వమే మనప్రభువుగారు వీరి సంఘమునకు ౨౫ వేలరూపాయలు బీదసాదలకు పంచిపెట్టుటకై అనుగ్రహించిరట

అజాగ్రతగా టాంగానడపుట

ఈ నేరమునకుగాను చంద్రయ్యఅనువతడు పట్టుపడియున్నాడు

ఉన్నవజీఫాచాలక హెచ్చించుట

డాక్టరు కరీంఅబ్బాసుగారికి ఇప్పుడున్న వజీఫాలో రూ. ౫౦ లు హెచ్చించుటకు మన ప్రధానమంత్రిగారు ఆజ్ఞాపించిరి

క్రొత్తనామకరణము

" నక్మెజవిలాయతు నాజము " కు

ఈ యుద్యోగమునొక్క పైపేరుమార్చి "కవాండరు అఫ్వాజ్ తేళాయిదా" అని క్రొత్త నామకరణమును ప్రభుత్వసభ (బాబెహుకూమతు) వారుచేసిరి

క్రొత్త అలావెన్సు

మౌల్వులారి మహాకమా మదద్దారు మహబూబలి సాహెబ్ కు ౧౯౩౪ సంవత్సరముచివరవరకు నెలకు రెండువందలచొప్పున అలవెన్సుయియ్యునట్లు ప్రభువుగారు ఫర్మానుదయచేసిరి

పన్నులిచ్చినను వెలుతురులేదు

అరబ్బుల సందులో వెలుతురు

దరీబా మాతావీధి బయటనున్న ఈసందులోనున్న వారు తమవద్ద పన్నులు వసూలుచేయుచుందియు, తమకు వెలుతురు స్తంభములు పెట్టలేదని ఆక్షేపించుచు మహజరు (సంఘ విజ్ఞాపనము) పంపుకొనుచున్నారు

ఉపాధ్యాయుల జబాందానీ పరీక్ష

నగరపు సదరు మొహతమీముసాహెబ్‌గారి యాజమాన్యమున జరుపబడుచున్నది యీపరీక్షలో ౧౧౫మంది ఉపాధ్యాయులు కడతేరిరి వీరిలో ౭౬రు తెలుగులోని, తక్కినవారు మహారాష్ట్రములోను పరీక్షయిచ్చినారు

లావారిసు (దిక్కులేని) మాలు

దిక్కులేని ఆస్తిని యీక్రింది గ్రామములలో ఆచ్చటి జాగీర్దారునకు తీసికొను అధికారమును ప్రభుత్వమువారొసగినారు —

[౧] దారర్‌గాం [౨] ఆలంద్ [౩] పోర్సు [౪] యర్క్రతావీలో [౫] మారాపల్లి [౬] పెద్దపల్లి [౭] ఖానాపురం [౮] యర్క్రబాంకీ

ఉస్మానియా జూబిలీహాలు

యీమందిరము వడివడిగా తయారు అగుచున్నది గొప్పఅధికారులు ప్రత్యేకశ్రద్ధతో జూచుచున్నారు

సైకిలు మోటారుతో ఢీకొనుట

౨౦ ఆబాన్‌నాడు నిజాంషాహీరోడుమీద ఒకసైకిలు మోటారుతోడీకొనగా సైకిల్‌వానికి తీవ్రగాయములు తగిలెను. ఆసమయములో మన సభ్యస్థానముల్పోనారు ఆమార్గమున వచ్చుటసంభవించెను అప్పుడుశ్రీవారు మోటారునాపి బాధితుని చూచి సానుభూతి ప్రకటించిరి

రాళ్లవర్షము

హుసేనిఆలంవీధిలోమరల రాళ్లవర్షము౧౬ఆబాన్‌నుండి ఆరంభమైనదట సాయంత్రము ౭గం నుండి రాత్రి౨ గంటలవరకు రాళ్లపడుచుసేయుండును వీధిలోనివారందరు ఆపదపడుచున్నారు ముఖ్యముగా అయిదారుయిండ్లపయిన ఎక్కువగాపడుచుండును పోలీసు వారుశోధించుచున్నారు.

శరణప్పభోపూరీ కేసు

సెషన్సు విచారణపేషీ

దీనికి పేషీ ౧౫ఆబానుకు౧౩౪౪ ఫ ఏర్పడినది మౌల్వీ ఫరహతుల్లాబేగు, సెషన్సుజడ్జిగారి ఇజలాసులో లిఖరుసందు విచారణజరుగును శరణప్పవిందితునిపక్షమున బొంబాయిబారిష్టరు అలాచునడిచేసెదరు పోలీసుపక్షమున, అస్కురీమాషబ్ సాహెబ్ బారిష్టరు హైదరాబాదుమధ్యవహారమునడపెదరు

శ్రీరాజావేంకటరామారెడ్డి బహద్దరు ఓ.బి.ఇ.

వీరు కర్నూలు మాజారికమువలాకా కార్యాలయము అపరిశీలన (తనిఖీ) చేయుచున్నారు

ఫిరంగు (తోపు)లు సైన్యశిబిరము మార్పు

ఏ బ్యాటరీశాఖ మల్లెపల్లిశిబిరములో క్రొత్తగా కట్టబడినయింటిలోనికి మార్చబడినది పూర్వముయిదియుండిన స్థలములోనికి గోల్కొండజిల్లాలోని ట్రాన్సుపోర్టుసెక్షను మార్చబడినది

దారుతర్జుమా

[భాగాంతరీకరణ నిలయము]

దీనిని మిస్టర్ మేకన్జీగారు పరిదర్శించిరి చాలకి పులుండిరి క్రొత్తవిధానమేదో ఆలోచించుచున్నారట

లిఖితమాసపత్రిక

పాఠశాలసంబంధమైన మాతృభూమియను లిఖితమాసపత్రిక జూలైనుండి ఆరంభింపబడినది జూలై, ఆగస్టుమాసములసంచికలు వెలువడినవి సెప్టెంబరుమాసపుసంచిక సిద్ధమగుచున్నది

నిజాంవిజయపత్రిక

ఈ మహారాష్ట్ర వారపత్రికను ఆపాఠశాలలో చదువుచున్న మహారాష్ట్రబాలికల యుపయోగార్థము ఉచితముగా పంపుచున్నారు వీరియభిమానము ప్రశంసనీయము

యలెక్ట్రిసిటీ నష్టపని పురపాలకసంఘమునకు మూరుట

పురపాలక సంఘమువారి తీర్మానము

పురపాలకసభ౨౪ఆబాన్‌నాడుసభజరిగినది నవాబుఖర్క్రులుముల్కీగారి మరణమునుగూర్చిన విచారము ప్రకటించుతీర్మానము అంగీకరింపబడినది ఎలెక్ట్రిసిటీచార్జి తక్కువచేయవలయునను తీర్మానము ఓడిపోయును పురపాలకసంఘమువారి ఎలెక్ట్రిసిటీని నష్టపెట్టుచేయువలయునను తీర్మానము అంగీకరింపబడినది రాజాత్రియంబకరాజ్ మోతమదుగారు ప్రభువుగారు బిరుదొసంగినందుకు అభినందింపబడిరి ఇదివరకు జరిగి ఆగిపోయినసభ ౨౬ ఆబాన్‌నాడు సాయంత్రము ౪౪గంటలకు జరుగును

లండనుకు వెళ్లుట

శ్రీమతి మహమ్మదీబేగముగారు బి ఏ (ఉస్మానియా) విద్యాభివృద్ధికై ప్రభుత్వమువారొసగిన స్కాలరు వేతనముతో ౨౩ ఆబాన్‌నాడు సీమకువెళ్లిరి వీరి భర్తగారికూడ వెంటనుండుటకు సెలవు యియ్యబడినది వారును ఉపయోగకరమగు విద్య నభ్యసించుటకు సీమవెళ్లిరి వారికి ప్రభుత్వమువారు ద్రవ్యము అప్పుయిచ్చిరి స్టేషనుపైన చాలమంది మిత్రులు వారిని వీడుకొల్పిరి

మాలు అధికారపరీక్ష

ఈపరీక్ష నవంబరు ౧౫ తేదినుండి జరుగును ౧౩౪౪ ఫ. కు జరుగును

రాకపోకలు

మాలు పోలీసుశాఖకు మంత్రులగునీర్ కర్నలు ట్రెంచుగారు అవురంగాబాదు జాదావెళ్లిరి,

[illegible] రెసిడెంటుగారి కార్యదర్శి ౨౪ ఆబాన్‌నాడు సీమకువెళ్లిరి

ముస్లిమ్ యూనివర్సిటీ హాకీఆట

౨౪ ఆబాన్‌నాడు జయప్రదముగా హైదరాబాదులో జరిగెను నిజాంకాలేజివారొక ప్రక్కను ౧౧లీగర్‌వారొక ప్రక్కను ఆడిరి, ఈయాటల ఇంకను కొన్ని పాఠశాలల జట్లతో జరుగును

రామమోహన వర్ధంతి

గతగురువారమునాడు బ్రహ్మసమాజములో సాయంత్రము ౬ గంటలకు జరిగినది ఉండావర్కురుగారు ఇంగ్లీషున రామమోహనుని జీవితచరిత్ర నుపన్యసించిరి అధ్యక్షులగు శ్రీ వరెండ్ ఫిలిప్సుగారు చక్కని యభిప్రాయముల నొసగిరి శ్రీత్రయములు పలువురు పాల్గొనిరి

ఆర్యసమాజికులకు క్రొత్తనిర్బంధములు లేవు

పండిత్ రామచంద్రజీకై దుష్ప్రచారము

మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి ప్రకటన

౧౧ సెప్టంబరు ౧౯౩౮ తారీఖున రాజకీయశాఖామంత్రిగారి ఆజ్ఞానుసారము ఇంటర్నాషనలు (అంతర్జాతీయ) ఆర్యసభీరు, ఢిల్లీవారికి పంపబడినలేఖలోనుండి ఉద్ధృతముచేయబడిన ఈ క్రింది భాగము జనులకు తెలియుటకై ప్రకటింపబడుచున్నది:—

హైదరాబాదురాజ్యములో ఏదేని మతముయొక్కగాని ఏమతశాఖయొక్కగాని, అనుయాయులకు ఏవిధమగు నిర్బంధములుగాని కలిగించుటయను ప్రశ్నకు తావేలేదని మీకు తెలుపుటకై కోరబడితిని. సర్కారువారు ఏమతమునకుగాని ఏశాఖకుగాని, ఏసాంప్రదాయమునకుగాని చెందినవారైనను తమప్రజలవిషయమున చూపువర్తనము నిష్పాక్షికమైనదియైయున్నది. అయినను ఎవరైనమనుష్యుడు బహిరంగముగా వివిధమతస్థులలో కలహముకలుగునను సంశయముకలిగింపగల వాక్యములు పలికినను, పనులు చేసినను, శాంతిని, శాసనము (ఆర్డరు) ను కాపాడుటకై నేరముడైనవానివిషయమై అవసరమైనచర్యగైకొనుట ప్రభుత్వము [illegible]యున్నది

ఆర్యసమాజకులపైన ప్రత్యేకముగా నిర్బంధములను కలిగించుటయెప్పుడును ప్రభుత్వమువారి ఉద్దేశముగా ఉండలేదన్నమాట వ్రాయవలసిలదని నాకు ఆజ్ఞయైనది.

ప్రభుత్వమువారు ఏమతస్థులయొక్కగాని స్పష్టమగు విశ్వాసముల విచారించగూడదని తలంచుచున్నారు. ఆ [illegible]తులు విర్లితము లైనమార్గములద్వారా రావలయును. పండితరామచంద్రగారు నిజామురాష్ట్రములోనికి రాగూడదను విషయమునకు అనుబంధముగా కలిగించబడిన ఆజ్ఞాపత్రములో ప్రకటనకొరకై ఎట్టిపద్ధతులు ఉపయోగింపబడినవిగా, వానివలన ఉన్న సంగతులకు విరుద్ధముగా తప్పు అభిప్రాయములు వ్యాపించుటయేకాక, ప్రభుత్వమువారి వివిధమతస్థులలో, మతసంబంధమైనట్టియు శాఖాసంబంధమైనట్టియు ద్వేషభావముకలుగవలెనను ఉద్దేశముకానవచ్చుచున్నది. కనుక ఇట్టిప్రచారము దురుద్దేశపూరితమని నిర్ణయించుటలో ప్రభుత్వమువారు క్రమపద్ధతిపైననే యున్నారు.

తమ ప్రస్తుతవిధానమునందు నిలుకడగా ఉండుటలో సర్కారువారికి తమరాజ్యములో నివసించుచున్న బహుళసంఖ్యాకులగు జనసమూహముయొక్క యథార్థక్షేమము కాపాడుచున్నామను నమ్మకముగలదు. ఈ క్షేమము వ్యవస్థాపూర్వకముగా నుండవలయుననినచో అది శాంతిభద్రత, వివిధమతస్థులమధ్యను అనుశ్రుతముగా వచ్చుచున్న సద్భావము కాపాడుటపైననే ఆధారపడియున్నాది

శ్రీశ్రీరాణిగారిప్రయాణము ఆగుట

శ్రీవారి ఔరంగాబాదు ప్రయాణము ఆగిపోయినది.

క్రొత్తమార్కెటుపేరుమారుట

జాంబాగువద్ద క్రొత్తగా కట్టబడుచున్న మార్కెటుకేరు „పెంట్రలమార్కెటు" అనునదిమార్చి, „మోఅజ్జంజామార్కెటు" అని నూతననామకరణము అయినది.

నగరాభివృద్ధిసంఘసభ

౨౧ అబాను నాడు ఉపసంఘసభజరిగినది,

సనాతనధర్మమహాసభ

ఈ వార్షికోత్సవము, గీతాజయంతి డిశంబరునెలలో జరుపవలయునని తీర్మానింపబడినది, ఉత్తరహిందుస్థానమునుండి విఖ్యాతపండితులు, భజనికులు వత్తురట!

ఆర్యసమాజికులు ఉద్దేశ్యమును మానుకొన్నరు

[మశిరెదక్కన్ ౨౨-౧౨-౧౩౪౭ ఫసలీ.]

ఆర్యసమాజికులలో ప్రముఖులగు వారు అనేకులు హైదరాబాదువచ్చుటకై బయలుదేడలనున్నారని పత్రికలలో వెలువడియుండెనుకదా వారు తమఉద్దేశ్యమును మానుకొనిరట. ఏలయన మన సర్కారువారు ఆర్యసమాజికుల కోర్కెలను ఒప్పుకొనిరి. కనుకనే ౨౭ వ సెప్టంబరునాటి వాందం పత్రికలో నిట్లుప్రకటిఖపబడినది.

"నిజాముప్రభుత్వమువారు మేము అడిగిన వాక్కులను ఒప్పుకొనినారు. కనుక అక్కడికి జతా [దాను] లను పంపవలసిన పనియిక లేదు" నిజాముప్రభుత్వము మతవిషయములందు పూర్తిగా నిష్పాక్షిక మైనది. ఆర్యసమాజమువారుప్రతిస్థలమునను మతప్రచారము చేసికొనవచ్చును. ఆర్యసమాజ ప్రచారకుల విషయమున ఎట్టినిర్బంధములును కలగింపబడవు. "ఇట్లనిన నవాబ్ మెహిదీయార్జంగు బహద్దరు (రాజకీయశాఖామంత్రిగారు) ఒకలేఖవ్రాసి పంపిరని తెలియుచున్నది.

వకీళ్ల విందు

౨౬ అబాను నాడు సాయంత్రము రాజాప్రతాపగీర్జీగారి భవనము రాయ్ గణపతిలాలు హైకోర్టువకీలు, మౌ. అక్బరలీఖాన్, బారిష్టరు. వీరిపక్షమున „ఎట్ హోం" విందుజరుపబడెను దీనిలో నగరమునన్నట్టియు జిల్లాలనుండి వచ్చినట్టియు హిందూమహమ్మదీయులగు వకీళ్లుపాల్గొనిరి. వీరు శాసననిర్మాణసభలో ఇద్దరుమెంబర్ల నెన్నుకొనుటకై నగరమువచ్చినారు ఆహ్వానించినవారిద్దరును అభ్యర్థులు.

శ్రీమతి సరోజనీదేవిగారు

వీరు బొంబాయినుండి నగరమునకు వచ్చియున్నారు. ఇంకను మూడునాలుగుదినములు ఉండగలరు.

మోటారు బోల్తపడుట

బొల్లారమునుండి సికింద్రాబాదుకు వచ్చుచుండిన యొకమోటారులారీ ౨౬ అబాను నాడు బోల్తపడినదని తెలియుచున్నది

అలీగడ్ హాకీ జట్టు

ఈ జట్టు మననగరమునకు వచ్చినది. హైదరాబాదు హాకీజట్టుతో పోటిజరుగునని తెలియుచున్నది.

నవాబు మొజ్జంజాహ జన్మదినోత్సవము

రేడియో కార్యక్రమము

మన యువరాజుగారి కుమారుడగు శ్రీవారి జన్మదినము ౧ అజార ౧౩౪౮ ఫ. ఆనాడు నగరములోని రేడియో కార్యాలయమున సాయంత్రము ౫ గంటలనుండి ౭ గంటలవరకు ప్రత్యేకముగా కార్యక్రమము ఏర్పాటుచబడినది. దీనిప్రసారములు చిరాగలీవీధిలో ఉన్న రేడియోకార్యాలయమునుండి పొందవచ్చును. ఈ కార్యక్రమమునందు మ. ఘ. వ. ప్రభువుగారినిగురించిన యుపన్యాసములును, చినతనవాళ్ళుగారియొక్కయు వారి తల్లిగారియొక్కయు చరిత్రాంశములు ప్రభువుగారురచించిన పాట, వివిధములగు వాయిద్యములు, పిలుబండి రాకడ; జంతువులధ్వనులు, పిల్లలకథలు మొదలైనవి యుండునట.

శాసననిర్మాణసభకు వకీళ్ల ఎన్నికలు

వకీళ్ల ప్రతినిధులు ౨౮ అబాన్ నాడు ఎన్నుకొనబడిరి. ఎక్కువఓట్లు పొందినవారు శ్రీయుత్ వినాయకరావుగారు, ఎల్. ఎల్. బి. బారిష్టరు విద్యాలంకారుగారు. రెండవవారు మౌ. అక్బరలీఖాన్ బి. ఏ. బారిష్టరుగారు, వోట్లసభ అధ్యక్షత రాజాబహదరు విశ్వేశ్వరనాథు బి. ఏ. ఎల్. బి. హైకోర్టున్యాయమూర్తిగారు వహించిరి.

గెలుపు ప్రకటింపబడినతరువాత హైకోర్టులో వీరియురును పుష్పమాలాలంకృతులైరి. అధ్యక్షుండగు రాజాబహదరుగారు వీరివిధిని గౌరవముగ తపనముఅనూర్యంచి నియమించి ప్రోత్సాహకరమగు నుపన్యాస మొసగిరి. ఇరువురును తగినవిధమున ప్రత్యుత్తర మొసగుచు, శాసనసభలో నవకాశములున్నంతవరకు సేవచేయు సంకల్పమును సంసిద్ధతను తెలిపిరి.

౧౦ గంటలనుండి వోట్లు ఆరంభమై ౨౹౹గంటలకు పూర్తియైనవి. ఫలితములు ప్రకటించువరకు సుమారు ౩౹౹గంటలవేళ యైనది.

శ్రీయుత కాశీనాథవైద్య ఎం. ఏ. ఎల్. ఎల్. బి గారియింటిలో యీసంతోషమునకు సూచనగా అల్పాహారవిందు జరిగినది. జిల్లాలనుండి వచ్చినట్టియు, స్థానికులైనట్టియు హిందూవకీళ్లు పలువురుండిరి. వీరు వినాయకరావుగారి నభినందించిరి. దేశభక్త వామననాయకుగారు, రామచంద్రనాయకుగారు, పాండురంగరావు జోషిగారు వచ్చినవారిలో ప్రముఖులు:

ఆయుర్వేద మహాసభ

నిజాంరాష్ట్రములోని పైఠన్ (ప్రతిష్ఠానపురము) యందు ఈసభ జరుగనున్నది. యూనానివైద్యులుకూడ దీనిలో పాల్గొనెదరట.

ఆగ్రాఖానుగారిద్వారా

౨౦ అబాను నాడు ఈ సదరునాజం సాll కొత్వాలీగారు దౌరావెళ్లిరి,

యువరాజుగారి ప్రయాణము

శ్రీవారు రజబునెల మొదటివారములో నిజామాబాదుజిల్లా దౌరాచేయుదురని యు. నిజామునాగరము, పోచారము చూచెదరనియు తెలియుచున్నది.

నదితోటలో విందు

౨౨ అబాన్ నాడు సాయంత్రము ౭గంటలవేళమూసీనదియొద్దనున్నతోటలలో మొఅజ్జంజాహ, (నగరాభివృద్ధిసంఘాధ్యక్షులు) గారి గౌరవార్థము ఈ విందు వైభవముతో సంఘసభ్యసమూహముపక్షమునను సంఘకార్యాలయపు అధికారులపక్షమునను జరుపబడినది. మ. ఘ. వ. ప్రభువుగారు రాజకుమారికలతోగూడ దయచేసి, యథోచితసన్మానములు ఒసగబడెను.

ఈ విందునకు రాజవంశమువారేకాక ప్రధాన మంత్రిగారును, గౌ. రెసిడెంటుగారును, మంత్రులును గొప్పఅధికారులును టౌనుహాలుపెద్దమనుష్యులును మున్నగుకొన్ని దుర్భలను ఇతరవహాశయులును దయచేసియుండిరి ౫ గంటలవేళ ప్రభువుగారువెళ్లిరి. తరువాత అందరు క్రమముగా వెళ్లుచుండుట జరిగినది.

౧౩౪౫ ఫ. లో క్రొత్త శాసనములు (ఖానూనులు)

(ఒక న్యాయవాది)

మన శాసననిర్మాణ సభవారు ఇప్పుడు సమాప్తము కాబోవుచున్న ఫసలీ సంవత్సరములోపల ఈక్రింది క్రొత్త శాసనము (ఖానూను) ల నిర్మించియున్నారు —

౧. ఆబ్కారీ ఖానూనుయొక్క సవరణ

పూర్వము ఆబ్కారీ ఖానూను ఒకటి నిర్మింపబడి అమలులోనుండెను. దానిలో కొన్ని విషయములందు మార్పులు చేయబడినవి:

౨. స్థానికములగు పన్నుల ఖానూను సవరణ

„స్థానికములగు పన్నులు" అనగా, లోకల్ఫండు, టోలుటాక్సు, ఇండ్లపన్ను రఖ్యాలపట్టిక మొదలినవి. యీవిషయమున పూర్వమున్న ఖానూనులో మార్పులు చేయబడినవి. ముఖ్యమైన మార్పు ఏమనగా, ఇదివరకున్న పన్నులన్నియు రెండంతలు చేయబడినవి: పూర్వము అర్ధ అణావున్నది అణాగాను, పావలాచొప్పున యున్న బండిపన్ను మోటారుబండితోసమానముగా అర్ధరూపాయి, చేదాయున్నపన్ను చారానా [పావలా] పావు అనాయున్నది అర్ధణా అయినది:

౩. నల్లమందు, మత్తుపదార్థములఖానూనుసవరణ

ఇదియు పూర్వము అమలులోనున్న ఖానూనుకు సవరణయే. దీనిలో అయినమార్పు అధికారములకు కొన్ని అధికారముల మార్పుతేకాని మరేమియులేదు.

౪. లావారిసీ ఆస్తుల ఖానూనుయొక్క సవరణ

ఇదియు వెనుకటి ఖానూనులో సవరణకొరకే నిర్మించబడినది. దీనిలోయిచ్చిన ఆజ్ఞ ఒకటే యేమనగా ఆస్తిమాది అని తజవీజుచేసినవారి ఆక్షేపణను ఫౌజ్దారీ అదాలతులో కొట్టివేయబడినయెడల అట్టివారు దీవాని అదాలతులో ౬ నెలలలోగా దావా చేసికొనవచ్చును.

౫ జాబితాఫౌజ్దారీ సవరణ

ఇవి ప్రఖ్యాతిగల ౧౩౧౩ ఫసలీలో అమలులోకి వచ్చిన ఖానూనులో మార్పుచేసినది. ఆమార్పు ఒక విషయమునుగురించియే. „దవ్యాపహరణము [ఖియానతు ముజ్రిమానా] అను నేరమునకు నిందితుడు వారంటులేకనే పట్టుకొనబడవచ్చును." అని ఈఖానూను శాసించినది

యీ ౫, ఖానూనులు ౧౦ షహరేవరు ౧౩౪౫ ఫ. జరీదాలో ప్రకటింపబడినవి ౯ ఆబాను తారీఖునుండియే యివి అమలులోనికి వచ్చినవి

౬. వకీళ్ల ఖానూను సవరణ

పూర్వపువకీళ్లఖానూనులో ఒక సవరణ దీనివలన కలిగినది. పూర్వము మూడవదర్జావకీలు పరీక్షకు మిడిలు,లేక మెట్రిక్యులేషను పరీక్షలో కడతేరినవారు చేరవచ్చునని యుండిన నియమమునకు మారుగా మెట్రిక్యులేషనుగాని దానితోసమానమగు పరీక్షగాని యిచ్చియుండవలయునని యెయ్యుయు ఏర్పాటు చేయబడినది. ఆబిమహారేవరు ౧౩౪౫ నాడు జరీదాలో ప్రకటింపబడినది.

౭. ఖోజ్జా (నపుంసకుల) ఖానూను సవరణ

ఇదియు పూర్వమున్న ఖానూనుసవరణమే. దీనిలో „ఖోజ్జా" శబ్దముయొక్క నిర్వచనము కలదు, యీశబ్దములో మొగవారుగాబుట్టియు తాము నపుంసకులమని ఒప్పుకొనునట్టియు,లేక, వైద్యపరీక్షవలన అట్టివారుగా నిర్ధారణచేయబడునట్టియు మనుష్యులుఅందరును చేర్పబడినారు.

౮; ఫౌజ్దారీ జాబితా సవరణ

[౫]వసంఖ్యగల పయిఖానూనువంటిదే ఇదియును. జాబితాఫౌజ్దారిలోని ౧౮౭వ ఫొలోని ౧వజిమునులోని [జే] ఫీకరా తొలగించబడినది. దీనివలన కలిగిన మార్పు యింతియే. ౭,౮ సంఖ్యగల యీరెండుఖానూనులును ౨౮ షహరేవరు ౧౩౪౫ ఫ.నాడు జరీదాలోనున్నది.

౯. పసిపిల్లల రక్షణమును గురించిన ఖానూను

ఇదిసమగ్రమయిన క్రొత్తఖానూను అనగా తక్కిన తక్కిన [౮] ఖానూనులవలె సవరణకాదు

ఈఖానూను చాలముఖ్యమైనది దీని ఉద్దేశము ఇట్లు వివరింపబడినది: -

„అక్రమసంగమమైనట్టిగాని తల్లిదండ్రులు లేని దిక్కుమాలినవారైనట్టిగాని ఎవ్వరితల్లిదండ్రులు, లేక, బంధువులు పోషణకై యితరులకు యిచ్చివేసిరో అట్టివారుగాని అయిన పసిపిల్లలను, కాపాడుటకొరకును, బాధపెట్టబడకుండ తప్పించుటకును" ఈఖానూను నిర్మింపవలసివచ్చినది

ఈఖానూను ౭ మెహరు ౧౩౪౫ఫ.తారీఖున జరీదాలో ప్రకటితమైనది. ఆతారీఖునుండియే అమలులోనికి వచ్చినది. ౩౦ఆబాను ౧౩౪౫ఫ లోగా ఇంకేమైనను ప్రకటింపబడునో లేదో చూడవలసియుండును.

ముఖ్యమైన యొకచిత్తుశాసనము ఇంకను శాసనసభలోనున్నది. అదిశాసనసభలో ప్రవేశపెట్టబడి అయిదుసంవత్సరములకాలమెక్కువకాలమును గడిచినది. అది „హిందూవితంతూద్వాహ (చిత్తు)శాసనము" ఇదియెప్పుడు తెలుగుదుస్తాయి. వితంతూద్వాహములతో సంబంధము గలవారును, ఈసంస్కారమునెడ అభిమానముకలవారును ఆతురతతో ఎదురుచూచుచున్నారనుట నిశ్చయము ౨౫ఆబాను నాడు జరుగనున్న శాసననిర్మాణసభలోనిది చర్చకువచ్చునట' దైవము తోడ్పడుగాక!

అబూబకరు ఖలీఫాదినము

రాబోవు మంగళవారమునాడు ఈ దినమునియు మక్కామసీదులో ఉత్సవము జరుపబడుననియు, వాజ (మహమ్మదీయ మతబోధ) జరుగుననియు ప్రభుత్వమువారి ఉమూరె మజహాబి [మతశాఖ] నుండి ప్రకటన జరిగినది. ఈయుత్సవమది యొన్నియోస్థలము అలో నగరమందు జరుగును

కీ. శే. రాజా ఇంద్రకరణ్ గారికై దుఃఖసూచక సభ

౨౭ ఆబాన్ నాడు సాయంత్రము ౫౧/౨ గంటలకు ధర్మవంతు పాఠశాలలో కీర్తిశేషుని మరణముగూర్చి దుఃఖమును సూచించుటకు ఈసభ నవాబ్ రహమత్ యార్ జంగ్ బహద్దరు-కొత్వాలు గారి అధ్యక్షతతో జరుగును

హైస్కూళ్ల ఫుట్ బాల్ పోటీ

దీనిలో చాంపల్లిజట్టు నెగ్గినందున వారికి „షీల్డు" బహుమానము దొరకును కనుక ఈసంతోషసూచకముగ ౨౬ ఆబాన్ నాడు యీ పాఠశాలకు సెలవియ్యబడినది.

సర్ఫెఖాసు స్పెషల్ ఆఫీసర్

౨౨ ఆబాన్ నాడు శ్రీరాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు మా సంపిరల్లితేగు పా॥ మున్సరం మొహతిమిము అస్తబల్ [అశ్వశాల] వద్దనుండి ఉద్యోగపు జాయజా పుచ్చుకొనిరి.

శ్రీయుత యస్. యన్. రెడ్డిగారికి కొత్వాలు విందు

నవాబ్ రహమత్ యార్ జంగుబహద్దరు కొత్వాలుగారు శ్రీయుతరెడ్డిగారికి వీడ్కోలువు విందుచేసిరి కొత్వాలి అధికారులందరు పాల్గొనిరి

నవాబ్ ముజఫర్ జంగు విరాసతు

ఈవిషయమై ప్రభువుగారివలన ఏర్పరుపబడిన కమిషనులో నవాబ్ రహమతు యార్ జంగుగారు మెంబరుగానుండ ప్రభువుగారు ఆజ్ఞాపించిరి

మహాత్మా గాంధీగారి ౬౬ జన్మోత్సవము

అక్టోబరు ౧౯౩౪ మంగళవారమునాడు సాయంత్రము ౫గంటలకు వివేకవర్ధనినాటకశాలలో ఈసందర్భమున బహిరంగసభ జరుగును అధ్యక్షులు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి బి.ఎ.బి.ఎల్ గారు శ్రీయుత రామచంద్రనాయకు శాస్త్రులు, డాక్టరు అబ్దుల్ లతీఫ్ సయీద్ బూర్గుల రామకృష్ణారావుగారు మున్నగువారు ఉపన్యసింతురు.

కాయస్థ స్త్రీల చేతిపనుల ప్రదర్శనము

౩౦ఆబాన్ నుండి ఈప్రదర్శనము ఎప్పటివలెనే హుసేనిఆలంవీధిలోని కాయస్థపాఠశాల మందిరమున జరుపబడును.

మొఅజ్జంజాహబహాదూర్

శ్రీవారు రజబునెల ఆరంభములో రాయచూరువెళ్లెదరనియు, కొద్దిదినములతరువాత తిరిగివచ్చెదరనియు తెలియుచున్నది.

సదరునాజము సా॥ కొత్వాలి

వీరు దౌరానుండి తిరిగివచ్చినారు

అలీగడ్ భూగోళశాస్త్రసంఘము

ఇటీవల ఈసంఘమువారు నగరమునకువచ్చియున్నారు

అగ్గిపుల్లల సుంకపుఆజ్ఞ

మాకు ప్రభుత్వవార్తాలయమునుండి మ. ఘ. వ. నిజాంగారిప్రభుత్వముయొక్క ఆదాయశాఖలో సుంకముశాఖవారి తేదీ ౨౫ ఆబాన్ ౧౩౪౫ ఫ, గ౬ నిషాన్ నెం ౩౦ చేరినది. అందుయిట్లున్నది —

„౧౩౨౬ ఫసలీలో చేయబడిన నెం ౫ గు కరోడ్గిరి ఖానూనుయొక్క దఫా ౪ ప్రకారము యివ్వబడిన అధికారము ఉపయోగించి యుండుమూలమున తెలియచేయుట ఏమనగా ౨౬ ఆబాన్ ౧౩౪౫ ఫ॥ సరియగు ౧ అక్టోబరు ౧౯౩౪ సంవత్సరములో ఇండియా ప్రభుత్వమువారు అగ్గిపెట్టెల (సుంకము)ను గూర్చిచేసిన నిబంధనలయొక్క అధ్యాయము ౭ విధించిన విధమున అతికించబడినట్టియు ఆ అధ్యాయములో చెప్పబడినట్లున్నట్టియు బ్యాండ్రోలు గల ప్యాకెట్లలో గాని, పెట్టెలలోగాని బుక్కెట్లలో గాని తప్ప మరియేవిధమున అగ్గిపుల్లలను ఎగుమతిచేయరాదు అవిధముగ చేసినచో అట్టిఅగ్గిపుల్లలను ప్రభుత్వమువారు వశముచేసి కొనవచ్చును.

మవాజనా [ఆదాయవ్యయ పరిమితి]౧౩౪౪ ఫ.కి ప్రభువుగారి ఆమోదము

మ. ఘ. వ. ప్రభువుగారు దీనిని అంగీకరించి, ఆర్థిక కష్టములుగల యీకాలమున చాల జాగరూకతతో దీనిని సిద్ధపరచినందుకు నవాబ్ సర్ హైదరునవాజుజంగు బహద్దరుగారిని వారి కార్యదక్షతని మెచ్చుకొనిరి

పూర్ణామసీదు, బాజావిషయమై ప్రభుత్వనిర్ణయము

ఈవిషయములో కాబినేటు(ప్రభుత్వసభ) వారు ఆలోచించి, పూర్వము యియ్యబడిన హుకుములో మార్పుచేయవలెననియు ఉభయపార్టీలు రాజీ అయినంతమాత్రమున సర్కారువారి ఆజ్ఞలకు లోబడక తప్పదనియు తీర్మానించిరి.

తుంగభద్ర ప్రాజెక్టు

ఈవిషయమై సమావేశములో పాల్గొనుటకు నవాబు అలీనవాజుజంగుగారు బెంగుళూరుకు ౨౪ ఆబాన్ నాడు వెళ్లిరి

నాజముల దౌరా

టప్పా నాజముగారు దౌరానుండి వచ్చిరి తాలీమాతు నాజముగారు దౌరాపైన వెళ్లిరి.

ఇజిప్టు వెళ్లుట

ఉస్మానియా విశ్వవిద్యాలయమున పట్టభద్రుడై అరబీ విద్య అభివృద్ధి పరచుకొనుటకై విద్యార్థివేతనము పొందిన మహమ్మదు రహమతుఖాన్ అనువారు ౨౫ ఆబాన్ నాడు కైరోనగరమునకు వెడలెదరు.

నేరస్థుడు విడుదలయగుట

మహబూ హుస్సేన్ అను నేరస్థుడు అనివార్యముగు కారణమువలన తిలావతలిఅను వానిని చంపినాడు కనుక నిర్దోషియనివదలిపెట్టబడెను. ఇది జ్యూరీ(పంచాయతీదార్ల)తో విచారణ జరుపబడిన నేరము, నవాబు నాజరుయారుజంగ్ బహద్దరు (న్యాయమూర్తి)గారే తీర్పు చేసినారు

మ. ఘ: వ. నిజాంసంస్థానము రైల్వే

× ప్రకటన

భాగ్యనగర్ స్టేషనులో సామానుల ట్రాఫికును తీసివేయుట

మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి రైల్వేలో సికింద్రాబాదు - ద్రోణాచలం శాఖమీద శ్రీరాంనగర్ గద్వాల స్టేషనులకు మధ్యన ఉండు భాగ్యనగర స్టేషనులో ౧౯౩౪ అక్టోబరు ౧౫ వ తారీఖునుండి సామానుల ట్రాఫికు తీసివేయబడును.

ఆజ్ఞచేత

చీఫ్ కమర్షియల్ మేనేజర్

వ చీఫ్ ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంటు

సికింద్రాబాదు సెప్టెంబరు ౨౫-౧౯౩౪

గోలకొండ పత్రిక
(శ్రీభావనామ సం॥ భాద్రపద బ॥ ౯)
సోమవారము

ఆంధ్రుల ఆయుర్వేదవిద్య

మన రాష్ట్రమందలి ౧౪౪౩౬౧౪౮ మంది జనులలో ఆంధ్రులు ౬౯౭౩౫౩౪ మంది అనగా దాదాపు సగముమంది ఆంధ్రులున్నారు. ఈసంఖ్యకు తగినపలుకుబడి మాత్రము లేకున్నది. నిజాం రాష్ట్రమందు ఆంధ్రులనువారు కలరు అనిపించవలయుననిన, ఆంధ్రులు అనేకవిషయములయందు ముందుకు రావలసియున్నది. నిజాం రాష్ట్రాంధ్రజనకేంద్రసంఘము యొక్క కృషివలన రాష్ట్రీయులగు ఆంధ్రులు నిద్రావస్థనుండి మేల్కొనగల్గిరి. కాని తమయభివృద్ధికై వారు పట్టుదలతో ఉద్యోగించవలసిన సమయము వచ్చినది. ఇతరులకు ఆంధ్రులయభివృద్ధి పట్టనపుడు వారికి స్వయంకృషితప్ప వేఱు గతిలేదు. సర్వవిధముల యభివృద్ధికిని విద్య పునాదిగదా! అట్టివిద్య ఆంధ్రులకు, అధమపక్షము మాధ్యమిక ఘట్టమువరకైనను, ఆంధ్రభాషలో ఒసగబడుటలేదు. ఆదిలోనే ఆంధ్రవ్యక్తిత్వమునకు గొప్ప కొఱత. ఇక తక్కిన విషయములనుగూర్చి చింతపడిన లాభములేదుగాని సమయమువచ్చుటచే మనరాష్ట్రమందు ఆంధ్రులకు ఎక్కువ అనుకూలములగు వైద్యసౌకర్యములవిషయమై ఒకటి రెండు మాటలు చెప్పవలసియున్నది.

రానున్న డిసెంబరు నెలలో మన రాష్ట్రమందలి మహారాష్ట్రప్రాంతముల ఆయుర్వేద మహాసభ పైఠానులో జరుపదలచబడినదని యొక వార్త తెలుపుచున్నది. మహారాష్ట్రులు ఆయుర్వేద విధానముయొక్క అభివృద్ధికై చేయుకృషి జూచి మనఆంధ్రులును ఆవిషయమున కృషిచేయవలసిన అవసరముగలదు.

ఆయుర్వేదమునకై మనప్రభుత్వమువారేమిచేసినదియు స్పష్టముగ దెలియుటలేదు. ౧౩౪౧ ఫసలీ పరిపాలనా నివేదికలో లెక్కలను పరిశీలించిచూడగా ఆయుర్వేదనిమిత్తమై మన ప్రభుత్వమువారు ఏమిఖర్చుపెట్టినట్లును కానరాదు. ఆరోగ్యరక్షణ, చికిత్సాశాఖలకుకలిపి మొత్తము రూ ౨౧౩౭౭౪౭లు ఖర్చు అయియుండెను. అందులో ఆరోగ్య రక్షణ శాఖకు మాత్రము రూ ౨౬౨౧౧౧లు ఖర్చుఅయ్యెను. మిగిలిన రూ ౧౮౭౯౬౩౬ లలో రూ ౧౬౨౧౪౧౦లు ఇంగ్లీషు వైద్యభాగమునకును [మెడికల్ అనుదానికి అంతే అర్థమని తలచెదము], రూ ౧౯౪౨౨౬లు యూనాని భాగమునకును ఖర్చు అయినట్లు చెప్పబడియున్నది. ఇంగ్లీషువైద్యశాఖకును యూనాని వైద్యశాఖకును మాత్రమేకలిపి రూ ౧౮౭౯౬౩౬ ఖర్చుకాగా, యికఆయుర్వేదమునకు ఏమిఖర్చైనదని చెప్పవలెను? ప్రధాననగరములో ఈ నివేదికవత్సరములో యూనాని, ఆయుర్వేద అనుపత్రులు కలిపి మొత్తము ౨౫ యుండెనని ఆయుర్వేదముయొక్క పేరును వ్రాయుట మాత్రమేగాని, సర్కారువారిది ఒకటైనను ఆయుర్వేద వైద్యాలయము ఉన్నట్లు ఊహించవీలులేకున్నది. ఇక 'జిల్లాలలో' యూనాని అనుపత్రులున్నట్లు చెప్పబడినదేకాని, ఆయుర్వేదము పేరైనను చెప్పబడలేదు. జిల్లాలలో ఆయుర్వేదమందు, చౌకదనముచేనైననేమి, సులువుగా అందుబాటులో నుండుటచేనేమి, సంప్రదాయమందు నెలకొన్నదగుటచేనేమి, విశ్వాసముగలవారగుటచే, అనేకులు బీదలుసహితము ఖర్చుకైనను ఓర్చి ఆయుర్వేదవైద్యము నాశ్రయించుచున్నట్లు వినుచున్నాము. అయినను ఆదేశీయ విధానమును వృద్ధికిదెచ్చువిషయము మనసర్కారువారికి పట్టినట్లులేదు.

కాబట్టి మేము చెప్పబోవున దేమనగా యిపుడు యీనఆంధ్రజిల్లాలయందు ఆయుర్వేదవైద్యులు ముందుకురావలసియున్నది. బ్రిటిషిండియాలో పండిత డి. గోపాలాచార్యులు మొదలగువారి కృషివలననేకదా అక్కడ ప్రభుత్వము వారుగూడ ఆయుర్వేదమును ఒప్పుకొనినది; అంతకుపూర్వము ఆయుర్వేదమనిన అచటి ప్రభుత్వముచే వెలివేయబడిబడినట్లుండలేదా? ఆయుర్వేద పండితులును వైద్యులును ఐకమత్యముతో ఆయుర్వేదమును వృద్ధిదశకుదెచ్చి దానికి మన ప్రభుత్వమువారినుండి తగిన గౌరవమును సంపాదించునంతవరకు కృషిచేయవలసియున్నది. ఆంధ్ర ఆయుర్వేద వైద్యమహాసభయొకటి అఖిల నిజాం రాష్ట్రాయుర్వేదవైద్య మహాసభకొక దానికి అనుబంధముగానుండి కర్తవ్యమును విశదముగ నిర్ణయించుకొని, తదనుసారముగ ప్రవర్తించిన లాభముండును.

మాతృ భారతి

ఇచ్చట ఉన్నతబాలికా పాఠశాలయొక్క సచిత్రలిఖిత మాసపత్రికయొక్క రెండవసంచిక మాకార్యస్థానమ లంకరించినది. ఇది మొదటిసంచికకంటె ఆకారమునందును విషయ ప్రాశస్త్యమునందును, విషయ బాహుళ్యమునందును మిన్నగానున్నదని తెలుపుటకు మిగుల సంతోషించుచున్నాము. మద్రాసు "భారతి" పత్రిక ఆకారమున నీ "మాతృభారతి" ౩౬ పుటలుగలిగి, ౨౦ గద్యపద్య వ్యాసములతోను, పెక్కు విచిత్రాంశములతోను నొప్పారుచున్నది. ఇందలి వ్యాసములలో ననేకములు పాఠశాలాబాలికలే రచించియుండుటయు, అవి రచనాసౌష్ఠవమునందేమి, భావౌన్నత్యమునందేమి కడుంగడు శ్లాఘనీయములుగ నుండుటయు ముదావహమగువిషయము. శ్రీమతి కె. రాధాబాయిగారు సంస్కృతమునందు వ్రాసిన శ్రీరామచరిత్రము, శ్రీమతి డి. కమలావతి (మెట్రిక్సు)గారు వ్రాసిన పరిసరముల ప్రభావము. శ్రీమతి ఇందుమతి (మానవధారము)గారు వ్రాసిన 'స్త్రీవిద్య' శ్రీమతి వి. ఇందిరాదేవిగారి "స్వాధులు-మంచాలు" శ్రీమతి పి పావిత్రి (ప్రిమెట్రిక్సు)గారు వ్రాసిన రూపాయ స్వీయచరిత్రము అను వ్యాసములు ప్రత్యేకముగా ప్రశంసింపదగినవి. కౌసల్యాదేవి (ప్రిమెట్రిక్సు)గారు వ్రాసినపద్యములును హృద్యములుగానున్నవి.

ఈపాఠశాల ప్రధానాంధ్ర పండితులు యగు బి నరసింహ శేషయ్య బి ఏ గారి యవ్యాజకృషి ప్రమాదే యీపత్రిక రమణీయతకు కారణములు. శ్రీ కె ...య్యగారు "లంబోదరశాస్త్రి" యుపన్యాస మూలకముగా ఆంధ్రభారతి తనయొక్క బిడ్డలగు నన్నయభట్టారకాదులతో చేసిన సంభాషణమును విషయముగగైకొని ఆంధ్ర భాషా మాధుర్యమును, ఆంధ్రకవుల ప్రతిభను మనోహరముగ రచించియున్నారు వారురచించిన "కమ్మతీపు" అనుపద్యములు మాతలుకాబోవు మాయీ విద్యార్థినులకు అత్యంత ఆహ్లాదకరముగ నుండగలవని మేము నమ్ముచున్నాము. ఇంకను హాస్యపుకథలు చిత్రప్రశ్నలు, సమస్యాపూరణములు, తమాషాలు, పాకపద్ధతులు గృహవైద్యము మున్నగు మనోహర విషయాంశములు పెక్కుగలవు

ఈపత్రికయందు చిత్రకళకుగూడ మంచిస్థాన మీయబడినది. గాయత్రీదేవి, పచ్చికబయిళ్లు నడిదృశ్యము లాంకరచిత్రములును, శ్రీనిజాము ప్రభువు, శ్రీ శాస్త్రిపండితుల, వీరి ఏకవర్ణచిత్రములునుగలవు. రంగవల్లీ శృంగారము అను శీర్షిక క్రింద కొన్ని ముగ్గులపటములును గలవు.

ఈపత్రికయందంతయు ముత్యములవంటి అక్షరములతో తుడుపులులేకుండ, తప్పులులేకుండ సందర్భానుసారముగ వివిధములగు చిత్రాక్షరములు లిఖించియుండుట గమనించదగిన విషయము.

ఇట్టి సర్వాంగసుందరమగు పత్రికను వెలువరచినందులకు విద్యార్థినులను, సంపాదకులగు పండిత బి నరసింహ శేషయ్య బి. ఏ. గారిని మేము మిక్కిలిగ నభినందించుచున్నాము.

ఆంధ్ర స్త్రీవిద్యాభిమానులీ సంస్థ యభ్యుదయము పరంపరగా చెందునట్లు సహాయపడెదరుగాక!

ఎస్. యన్. రెడ్డిగారిని గౌరవించుట

రెడ్డి వసతిగృహవాసుల సన్మానపత్రము

ఆంధ్రప్రముఖులును, రెడ్డికులాలంకారులును, నగరపోలీసు శాఖాడిప్యూటీ కమీషనరు పదవీ విరాజితులు అగు ఎస్. ఎన్. రెడ్డి, ఎం. ఏ. బారిష్టరుగారు నగరమునుండి బదిలీఅయినవిషయమును పురస్కరించుకొని రెడ్డివసతిగృహమువారు మహాసభను ౨౩-౧౦-౪౩ శుక్రవారము సాయంకాలమునందు సమావేశపరచి శ్రీరెడ్డిగారికి వీడ్కోలుసన్మానపత్రమును సమర్పించిరి. నాటిసభకు రాజాబహద్దరు వెంకట్రామారెడ్డిగారును, పింగిలి వెంకట్రామరెడ్డిగారును, పాపన్నపేట గోపాలపేట సంస్థానాధిపతులును, పెక్కుమంది రెడ్డిప్రముఖులును సభనలంకరించిరి.

ప్రార్థనానంతరము, రెడ్డియువజనసంఘ కార్యదర్శిగారు శ్రీ ఎస్. ఎన్. రెడ్డిగారికి వీడ్కోలుపత్రమును చదివి సమర్పించిరి. వీడ్కోలుపత్రమునందు శ్రీరెడ్డిగారు రెడ్డి వసతిగృహమునకుజేసిన ప్రశంసనీయ సేవనుస్మరించి కృతజ్ఞతను వెల్లడించిరి. శ్రీవారునగరమును వీడుచున్నందులకు తమచింతా...రము వెల్లడించుచు ఈసంఘమునందు యథాప్రకారము ...డిగారు తమయభిమానాదరములను జూపుచుండవలెనని కార్యదర్శిగారు కోరిరి. శ్రీరెడ్డిగారు తమయందుగల విద్యాబుద్ధుల చేతను, వినయాదిసద్గుణ పరంపరచేతను రెడ్డిసంఘమునందు పొందిన ప్రత్యేకస్థానము ప్రశంసింపబడెను.

"స్కాట్లండుయార్డు" అను పేరుగల ఇంగ్లండులోని సుప్రసిద్ధ అపరాధపరిశోధక శాఖయందు శిక్షితుడైన మొట్టమొదట హిందూదేశీయుడీ రెడ్డిగారేయను విషయమును కూడ నుదహరింపబడెను.

తరువాత రాజాబహద్దరు వెంకట్రామారెడ్డిగారు మాటాడుచు, శ్రీ ఎస్. ఎన్. రెడ్డిగారి ప్రతిభను ప్రశంసించి, యువజనులందరు శ్రీవారిని ఆదర్శముగా జేసుకొనవలయునని ప్రబోధించిరి. శ్రీ ఎస్. ఎన్. రెడ్డిగారు ఉదార శయములుగల నాయకులనియు, రెడ్డివసతిగృహమునందు వారికిగల అభిమానము గాఢమయినదనియు రాజాబహద్దరుగారు పలికిరి. కొందరువిద్యార్థులును శ్రీవారినిగూర్చి ప్రశంసాపూర్వకముగ ముచ్చటించిరి. శ్రీ ఎస్. ఎన్. రెడ్డిగారు రెడ్డివసతిగృహమువారు తమకుచేసిన గౌరవమునకుగాను సమయోచితముగ మాటాడిరి.

గ్రూపు ఫోటో తీసికొన్నతరువాత సభ విరమింపబడెను.

గోలకొండ కవిసంచిక

శ్లో॥ భాగ్యాద్రాష్ట్ర జనస్య భాగ్యనగరే
జాతాయ శోభాయిని
శ్లాఘ్యాయం కవిసంఘికా బుధజనై
ర్విద్యాభివృద్ధిప్రదా
ఏతా మ్పాదరసేకాజినా; గుణవతీం
సంభావ్య యాయాంచిరం
లోకే గౌరవ దివ్యరాజ్య పదవీ
మాయుష్య సంసుఖ్యతి

ఇట్లు
తెల్కపల్లి రామచంద్రశాస్త్రి
అభినవ కాళిదాసు

కాంగ్రెసునుండి మహాత్ముడు విడిపోవలయుటకు కారణము

నాగపూరు, సెప్టెంబరు ౨౩:—

పండ్రెండు సంవత్సరముల యనంతరము కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు సర్దార్ వల్లభభాయి పటేలుగారు పైగా కారమహాశయులు ప్రరమించిరమున సమావేశమైవారికి అఖండస్వాగతమునొసంగిరి సభలో సర్దారుగా నుపన్యసించుచు కాంగ్రెసు సంస్థలలో కట్టుబట్టములును, పవిత్రతయునున్న నే నిజమైనదేశసేవ సాధ్యమగునని చెప్పిరి

పండిత జవహర్లాల్ గారివద్దనుండి యొకలేఖ వచ్చుటవలన కాంగ్రెసుమహాసభనుండి తొలగుటకు గాంధిమహాత్ముడు నిశ్చయించుకొనెనని యొక బొంబాయిపత్రిక ప్రచురించిన వార్త నిరాధారమని సర్దారుగారు చెప్పిరి. ప్రస్తుతకలహమువలన ప్రపంచములో కాంగ్రెసు మహాసభకు అపకీర్తి వచ్చుచున్నదని ఆయన చెప్పెను. ప్రస్తుతస్థితిగతులలో సాంఘికనిర్ణయము విషయమై కాంగ్రెసుమహాసభ వారి వైఖరియొక్కటే ఉత్తమోత్తమమైనదని పటేలుగారు చెప్పిరి శ్రీపండిత మదనమోహన మాలవ్యాగారి వైఖరిద్వారా సాంఘిక విభేదములు హెచ్చుటవలన సాంఘికనిర్ణయము శిలాక్షరముగా నుండుటకు అవకాశముగలుగునవియు, మాలవ్యాగారి యుద్దేశ్యమునకు కేవలము విరుద్ధముగా జరుగుననియు సర్దారుగారు చెప్పిరి

కాంగ్రెసుపక్షమువహించి పనిచేయవలసినదని శ్రీయుత పటేలుగారు ప్రజలనుకోరిరి. రాబోవు భారతశాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థియగు అభయంకరుగారికి ఓటుచేయవలసినదని ఆయనయుద్బోధించెను

మహాత్ముని కాంగ్రెసుకు రానీయకుండుటకు పటేలుగారి ప్రయత్నము

నాగపూరు, సెప్టెంబరు ౨౫.—

కాంగ్రెసుఅధ్యక్షులగు వల్లభాయిపటేలుగారు వార్ధా వెళ్లిన ఉద్దేశమును విన్నరాత్రిచెలిపిరి గాంధిగారిని బొంబాయికాంగ్రెసునకు హాజరుకాకుండ కోరుటకే ప్రోత్సహించుచున్నారనియు, వారు రాకుండినచో మహాసభయందు యెట్టి మార్పులు లేకుండ కట్టుదిట్టములప్రకారములు నిర్ణయింపబడగలవనియు పటేలుగారు చెలిపిరి. గాంధిగారి పరోక్షమునందే కాంగ్రెసుసంస్థయందు క్రమశిక్షణ చిత్తశుద్ధియు నెలకొల్పవచ్చునని పటేలుగారు తలంచుచున్నారు.

కాంగ్రెసులో ప్రస్తుతమున్న విభేదములు గాంధిగారికి విసుగుకలిగించినవి. అంగుకనే వారు నాయకత్వము వదలుకొనదలంచుచున్నారు:

ఎట్లయినను గాంధిగారు అక్టోబరు ౨౦వ తేదీన బొంబాయిలో జరుగు కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమున హాజరయ్యెదరనియే తెలియుచున్నది

కాంగ్రెసు యాత్రికులకు తక్కువ రైల్వే రేట్లు

బొంబాయి, సెప్టెంబరు ౨౬.—

కాంగ్రెసు వారమునకు బొంబాయినగరము వచ్చువారికి ఛార్జీతక్కువచేయు విషయమై ఆహ్వానసంఘము వారు వివిధ రైల్వే కంపెనీలవారితో నుత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్నారు.

జి ఐ పి రైల్వే, బి బి అండు సి ఐ రైల్వేలమీద అన్ని స్టేషనులనుండియు బొంబాయికి ౧౪ రెట్టు చార్జిచేయుటకు అంగీకరించిరి కరాచి, మంగళూరు మలబారుతీరములలో స్టీమరులో ప్రయాణముచేయువారికి యిట్టిసౌకర్యములే యొసంగుటకు బి. ఐ. ఎస్. యన్. బి. ఎస్. ఎన్ కంపెనీలు అంగీకరించినవి

బొంబాయి సమీపము మహాలక్ష్మి, లోయర్ పరేలు మున్నగు స్టేషనులనుండి బస్సులుగూడ విస్తారముగా పంపబడును.

కాంగ్రెసు ప్రేక్షకులకు టిక్కెట్లు

బొంబాయి, సెప్టెంబరు ౨౬ —

అఖిల్ నగరమునందు నిర్మింపబడిన కాంగ్రెస్ భవనములోనికిని, విషయనిర్ణాయక సభా భవనములోనికి ప్రేక్షకులను రానిచ్చుటకే ప్పాటులు ఇప్పుడు పూర్తియైనవి.

కాంగ్రెసుభవనమునందు టిక్కెట్లమ్ము కార్యాలయము తెరువబడినది. టిక్కెట్లఅమ్మకము చురుకుగా సాగుచున్నది.

ప్రేక్షకుల టిక్కెట్లు ౫ వేల రూపాయలనుండి ౨ రూపాయలవరకు గలవు

బొంబాయి హార్బరు శాఖలో ముల్కీలకే ఉద్యోగములు

బొంబాయి, సెప్టెంబరు ౨౪:—

బొంబాయి హార్బరు అధ్యక్షుడు ౧౯౩౩–౩౪ సం॥ రిపోర్టులో, మొదటిఅర్ధసం॥లో వ్యాపారము అభివృద్ధిగాంచినది. తర్వాత ఆదనపుతక్షణ సుంకములువిధించుటవలనను, జపానుభారతదేశ ప్రత్తినిబహిష్కరించుటవలనను కొంతనష్టము కలిగినది. మొత్తముమీద జమాఖర్చు సరిపోయినది. క్రిందటిసం॥కంటె ఎగుమతి దిగుమతులు ౫౭౩౦౦౦ టన్నులు హెచ్చినవి కోటిరూపాయలకంటె ఎక్కువగానే ఆదాయము వచ్చినది. ప్రతిశాఖలోను భారతీయులకే ఉద్యోగముల నిచ్చుటకు కృషిసల్పుచున్నారు ౭ మంది యూరోపియనులు మాత్రమే కొలువునందున్నారు గత ౧౦ సం॥నుండి రు ౫౦౦ పైగా జీతములనిచ్చు స్థానములకు యూరోపియనులను నియమించుటలేదు కొన్ని ప్రత్యేకయుద్యోగములకు మాత్రము ఎక్కువసమర్థత కావలెను అట్టిస్థానములకు ఇంతవరకు భారతీయులను నియమింపలేదు

బుద్ధవిగ్రహములోని బంగారును దొంగిలించుట.

రంగూను, సెప్టెంబరు —

పెగులో ఖ్యాతిగాంచిన ష్వేతలీయాంగు దేవాలయములో అమకొని కూర్చుండి యుండునట్టి బుద్ధవిగ్రహములోనుండి తులముల బంగారమును యీనెల 16 వ తేది రాత్రి దొంగలు దోచుకొని పోయిరి. దేవాలయమునందుండిన కాపలావారు యేమి చేయజాలకపోయిరి దొంగలు పారిపోయినవెనుక ఆ అర్చకులియిద్దరును బిగ్గరగా కేకలువేసిరి అప్పుడు వరకుకరుచుకొండివంచున ఎవరికిని బయటవినబడలేదు. ఇట్టి పవిత్రతి ఆబుద్ధవిగ్రహమునకు జరుగుట యిదిరెండవ పర్యాయము. నేరస్థులను పట్టియిచ్చువారికి బహుమతి యియ్యబడునని ప్రకటింపబడినది.

అనుభవము లేనివారు

ఆచార్యకృపాళినిగారిచ్చిన సలహా

ఢిల్లీ, సెప్టెంబరు 24:—

గాంధి జయంతి ఉత్సవసందర్భమున విన్నటిరాత్రి పండిత సత్యదేవ విద్యాలంకారగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఆచార్య కృపాళిని గార్కింది హితవొసంగిరి:—

"సాంఘిక శాఖలకు అనుభవములేదు, వీరికి విదేశీయులు వ్రాసిన గ్రంథములే శరణ్యములు. వీరు ఊహాప్రపంచమున సంచరించుచున్నారు;

మహాత్ముని నాయకత్వమున సంపూర్ణ విశ్వాసముంచి కృతనిశ్చయులై రాట్నము కార్యక్రమమును జయప్రదముగా సాగింపవలెను" అసఫాలీగార్కింది విధముగా యువకులకు హితోపదేశము చేసిరి —

ZANDU Pharmaceutical Works Ltd. Bombay, 23

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై!

అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింపబడినవి.

అన్ని రకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమం దంతటను బహుళముగా వాడబడుచున్నవి.

ద్రాక్షాసవము




నరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు ఆయాసము మలబద్ధము తొలగించును. త్రాగుడుయొక్క అలవాటులను తొలగించును.

౧౪ పౌను బీ. జి. రు ౨-౦-౦

౧ పౌను బి. జి. రు ౧-౯-౦

౪ పౌను బి. జి, రు ౦-౧౪-౦



మలేరియా మిక్శ్చర్

చలివిడుపు జ్వరములకు గొప్పనివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును, ప్రతీబుదాకును గుణమివ్వగలదని గ్యారంటీ నిచ్చుమందు.

౧ బుడ్డి బి. జి. ౦-౧౩-౦

వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

కేసరీ జీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము వీర్యమును పుష్టిపరచి బలమును ఉత్సాహమును జేయును పత్యములేనిమందు క్షయ మొదలగు వ్యాధులకు అద్భుతనివారిణి.

౧ పౌను బి. జి. రు. ౫-౦-౦ ౪ పౌను బి. జి. రు. ౨-౧౨-౦ ౦।౦ పౌను బి. జి. రు. ౧-౯-౦

ఏజంట్లు:— డోండే బ్రదర్సు యన్. కే. బైగి

జ్యోతిష మహోపాధ్యాయ మరియు ఆయుర్వేదశాస్త్రి

రెసిడెన్సి గౌలిగూడచమన్, హైదరాబాదు (దక్కన్)

హోల్ ఏజంట్లు:— ... ... డి. జె. పారెఖ్ అండ్ కో

స్టేషనురోడ్డు, సికింద్రాబాదు.

"వెనుకముందుచూచెక విూరు మహాత్ముని వెనువెంట నడువవలెను. కొంతకాలమువరకు నాకు రాట్నము కార్యక్రమముపట్ల విశ్వాసము లేకున్నది నేనిప్పుడు దాని ప్రయోజనమును గుర్తించితిని. మహాత్మునిమించిన ఆదర్శప్రాయుడులేడు. భారతీయుల నాకాంప్రయాణమును సాగించుచున్న నాయకుడీతడే"

శ్రీమతి కమలా నెహ్రూగారు

ఆలహాబాదు సెప్టెంబరు ౨౭ —

శ్రీమతి కమలా నెహ్రూగారిపుడు యింకొకవ్యాధిచే బాధపడుచున్నట్లు తెలియుచున్నది,

"హెక్టిక్ జ్వరము" (శ్లేష్మ ప్రకోపముచేవచ్చునది) వల్లనేచలితో (పారంభమయి ఉష్ణము హెచ్చుచున్నదనితలచి రక్తముపరీక్షకై పంపిరి

పోలీసులకు పత్రపాతముకూడదు

ప్యారిస్; సెప్టెంబరు ౨౭ —

ఇటీవల బయల్పడిన నతిశాహ్యాతను తొలగించిపోలీసుశాఖనిత్యప్రవర్తించవలసిన చేయుటకు గొప్పమార్పులను ప్రభుత్వము తలపెట్టెను. పక్షపాతమును జూపుటతప్పని, అట్లు ప్రవర్తించువారిని దండించెదమనిరి. దేశీయమంత్రిసరటుగారు ఈసంస్కరణమును తలపెట్టిరి. ఇకనుండి పోలీసు కమిషనరులు కళంకరహితులుగ నుండవలెననిరి. నిందితులతో ప్రమేయములేకుండ ఖచితముగ పరీక్షించిదానిలో నెగ్గినవారినే పోలీసు న్యాయస్థాన శాఖలయందు నియమించెదరు.

అమెరికాలోజీనుల స్వాతంత్ర్యము వృద్ధిచెందుట

వాషింగ్టన్; సెప్టెంబరు ౨౭ —

కేవలము చిలుకపలుకులను పలుకు స్త్రీలసంఖ్య నానాటికితగ్గుచున్నదనియు, యెవరికివారు బాగుగ నాలోచించుకొనగల స్త్రీలెక్కువ అగుచున్నారనియు రూజ్‌వెల్టుగారు యీనాడు జరిగిన న్యూయార్క్ మహిళావార్తికసభ సందర్భమునఁనుడివిరి. రూజ్‌వెల్టుగారి ఉపన్యాసము బ్రాడ్‌కాస్టు చేయబడెను గతరెండేండ్ల పరిస్థితులను బట్టిచూడగాతమకు క్షేమకరమగు సమస్యలనుగూర్చి ప్రజలువరింత ఉత్సాహపూరితులై బాగుగ తెలిసికొనుచున్నారనియు. ప్రజలుతమస్వశక్తిమీదనే ఆధారపడి యున్నారనియు తేటతెల్లమగుచున్నదని రూజ్‌వెల్టుగారు పలికిరి

సి. ఐ. డి. వారు కాంగ్రెసుటిక్కెట్లుకొనుట

బొంబాయి, సెప్టెంబరు ౨౭ —

బొంబాయి సి. ఐ. డి స్పెషల్‌బ్రాంచివారు కాంగ్రెసుసభ రాబడికి కొంతసహాయము చేసిరి. సభలోనికి హాజరగుటకు రూ ౧౦౦ ల టిక్కెట్లును, విషయ నిర్ణయసభకు రూ ౨౫ చొప్పున మూడుటిక్కెట్లను కొని రూ ౧౭౫ ఒసంగిరి

ని. ఘ. వ. నిజాం రాష్ట్రసంస్థానమువారి రైల్వే

ప్రకటన

౧౯౩౪ అక్టోబరు ౧ సోమవారము మొదలుకొని పూర్ణా-హింగోలి శాఖలో పూర్ణానుండి ౨-౧౫ గం. ౩౦ ని. లకు బయలుదేరు నెం. ౧౯ పటిల్‌బండి మాల్సాల్‌వద్ద ఆగదు.

(ఆజ్ఞచేత)

సికింద్రాబాదు (దక్కను)	డి. బి. క్రెవర్, చీఫ్ కమర్షియల్ మేనేజర్
తేది ౨౭ సెప్టెంబరు౧౯౩౪	చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు

గోలకొండ కవుల సంచిక

౨౧౯ సంఖ్యతరువాతనుండి మాకు కవితనంపిన కవుల పేర్లు

౨౨౦ పెద్దిభొట్ల సోమయాజిశర్మ
౨౨౧ కే. కే. రంగరాజా కేశవరావు
౨౨౨ అమరవాది వేంకట నరసింహాచార్యులు
౨౨౩ శాస్త్రులవారి అనంతరామశర్మ
౨౨౪ కే. కే. చిదిరె రాజేశ్వరరావు
౨౨౫ మాణిక్యరావు
౨౨౬ గొట్బార్ సంజన్న
౨౨౭ వెదుల నారాయణకవి
౨౨౮ సోమరాజు ఇందుమతిబాయి
౨౨౯ కస్తూరికంటి సత్యనారాయణమూర్తి
౨౩౦ మాడభూషణం దేశికాచార్యులు
౨౩౧ మార్చాల రంగాచార్యులు
౨౩౨ మార్చాల రామాచార్యులు
౨౩౩ కొండపల్లి రామచంద్రరావు
౨౩౪ చేడిపెట్టి బృహస్పతిరావు
౨౩౫ పెండ్యాల బుచ్చికృష్ణం
౨౩౬ పురాణం దీక్షాచార్యులు
౨౩౭ పురాణం మల్లయ్య
౨౩౮ చొల్లేటి నృసింహశర్మ
౨౩౯ కన్నమడకల నంద్యాల అంతాచార్యులు
౨౪౦ కొండూరి నరసింహాచార్యులు
౨౪౧ అవుసూరి వేణుగోపాలరావు
౨౪౨ నల్లాన్ చక్రవర్తి ప్రతాపంరాఘవాచార్యులు
౨౪౩ అరిగె రామస్వామి
౨౪౪ నంద్యాల అనంతరాఘవాచార్యులు
౨౪౫ ముదిగొండ బ్రహ్మయ్య లింగశాస్త్రి
౨౪౬ శివదేవుని వీరభద్రశాస్త్రి
౨౪౭ పులిపాక మహానందశాస్త్రి
౨౪౮ ముదిగొండ నాగభూషణశాస్త్రి
౨౪౯ పుల్లగుమ్మి అహోబిలాచార్యులు
౨౫౦ బి. విశ్వనాథశాస్త్రి
౨౫౧ పరవస్తునం చెంబూచమ్ము
౨౫౨ పొట్లపల్లి వేంకటేశ్వరరావు
౨౫౩ ఏ. నరసింహారావు
౨౫౪ రాణి వేంకటలక్ష్మయమ్మ దేశాయిగారు
౨౫౫ విక్రాల నరసింహాచార్యులు
౨౫౬ " వేంకటాచార్యులు
౨౫౭ చంద్రమౌళి-పెదపెండ్యాల
౨౫౮ నేరళ్ల వేంకటాచార్యులు శతావధాని
౨౫౯ గోవర్ధన సింగరాచార్యులు
౨౬౦ " నారాయణాచార్యులు
౨౬౧ భట్టు అచ్యుతరాజు
౨౬౨ వేలూరు మాణిక్యరావు
౨౬౩ చుదుంబు రామానుజాచార్యులు
౨౬౪ సోమరామకృష్ణశాస్త్రి
౨౬౫ వేంకట్ల రామకృష్ణులు
౨౬౬ వీటూరి సత్యనారాయణరావు
౨౬౭ పదిరి లక్ష్మణశాస్త్రి
౨౬౮ గారి రామచంద్రరావు
౨౬౯ ముత్యంసేట సాంబయ్య

వర్షముల వివరము

([illegible])

వర్షములకు హిందీభాషలో బారిషులని చెప్పుదురు. నిజాంరాష్ట్రమందంతట సర్కారువారు వర్షవివరములకు బారిషుతఖ్తాలు (రిపోర్టులని) సంబోధింతురు. ఈ బారిషుతఖ్తాల యాధారములవలనే మహారాష్ట్రమందు మొత్తము (సగటు) తెలంగాణలో రెండుండి ౫౦ అంగుళముల వరకు మహారాష్ట్ర ప్రాంతమందు (౩౦ నుండి ౩౫ వరకు) కర్ణాటకమున (౨౫ అంగుళముల కంటె ఎక్కువ) వర్షము లేదాదిలో పడినవని తెలియును. ఈ బారిషుతఖ్తాలు ప్రతితాలూకానుండి తహసీల్దారుగారు వారమున కొకసారి యొక్కొక్క ప్రతిని సూబేదారు, జిల్లా తాలూక్దారు, అబుపాషి మొహతమీం, ఇలా హైదరాబాదు ఇన్స్పెక్టరు జనరలు తాలూక్దారు, నిజామతు ఏర్పాటుమాల్గు, [illegible] పంపుచుందురు.

అరక్తాటుంచు యీవారము ఇన్ని అంగుళములవర్షము పడినది అనువిషయము దానివలన లాభనష్టములు, వ్యవసాయకుల పనులు చెరువుకుంటలస్థితి సస్యాకులసంగతి, మంచినీటివసతి, పసుల మేత, మనుష్యుల ఆరోగ్యము, పశువ్యాధులు, ధాన్యము మరియు గోధుమపంటవివరము, బాజారుధరలు, ఇతర ముఖ్య సాధారణవిషయములు గూడ్చియు వ్రాయుదురు. తహసీల్దారుగారికి పైసంగతులన్నియు ప్రతిగ్రామమునుండి కార్ఖానీలవల్లవారి బండ్లబారిషుతఖ్తాలవల్లను, మరియు తాను స్వయముగా దౌరా బోయిచూచుటవలనను తెలియును, అయితే యీమాటలన్ని యుభానూనులోపలనే ఆచరణలో ప్రత్యేకతహసీలు మొస్తఖ దులో ఒడినవరము, బాజారుధరలుదప్ప తక్కినవిషయములన్ని యు "ఖైరియ్యతు" ఎందుకనగా, తాలూకాకుపు వాదులైన పల్లెల నుండి కరణములకు జ్ఞాపకము వచ్చిన రోజు న రెండు మూడు [illegible] బారిషుతక్తాలొకసారి నమోనాకీతలలో కొన్నివినబడి, కొన్ని విడుచువారుందరు. ఇష్టప్రకారము నింపువారుందరు "బారిషుతఖ్తా ఫలానిభాషాలో ఏమినింపలేదు, ఈతీరుగా వ్రాయుటకుబదులు ఈతీరుగా వ్రాసినారు" అని యెన్నడుగాని బారిషుతఖ్తాల తహసీలునుండి పట్వారికి వాపసువచ్చినట్లు వినలేదు. పట్వారి బారిషుతఖ్తా వివరములోకొందరు నేద్యమైన నంబర్ల అంకెలు ఇంకకొందరు తఖ్తావం ౧౨ లో ఉన్న అంకెలు నింపుచుందురు. జమాబందిలో జ్ఞాపకము చేసిన అధికారికి ఆక్షేపణములు తోచును. కాని ఆక్షేపణములందేమి వ్రాసినది, జమాబందిలో నియమితగాని పనిచేయుచున్నది ఎవరికి తెలియదు? ఇక పైను దొరహరించిన లెక్కలు వివరములనే పట్వారిగాని వ్రాయడు తహసీల్దారుగారు వానకాలము పల్లెంపై దొరవారు. ఇక పై కచేరీలకు బంపేవర నివేదిక [illegible] పనిపాలినవారు చేతికొలది సృష్టించుదురు. తెలియనివారు బోయినతహసీల్దారులుబుదువులో ఏమివ్రాసిరో దానినకల్ చేయుదురు. అసలు బారిషు తఖ్తాలతనఖీ చేయుటకొరకు ఇంకెవరు ప్రట్టలేదు. కాని కర్తవ్యము వానినిస్మరించిన ప్రబంధేవ్వనికిను దాపరిగా బోధపడకుండెవచ్చును. తెలిసినవారే దానిని సృష్టించినయెడల దానికొరకు పెద్దగ్రంథము వ్రాయుదురు; ఆగ్రంథమును అన్ని భాషలలో తర్జుమచేయింతురు, లోకులు దానితత్వము గ్రహించిరా లేదాయని తనిఖీ జాచుకొందురు. యావజ్జనులు దానిభావము గ్రహించనియెడల యత్నము చేయించి వీధిభాగవతము ఆడింతురు. అక్కడికి తెలియనియెడల యొక్క పాటల రచనచేయింతురు. కాని అభానూను వ్రాసిన వారు లక్షమూలను చూపున్నారు సర్కారీఉద్యోగులు మరియు లోకులు నిద్రబోవుచున్నారు. ఎవరిపనిలో వారికేమియునపరము లేదు గాని వ్యాసుడు భారతమునందు తెలిసిచెప్పకుండిన యెడల పాపమని యొట్టుబెట్టినాడు కావున స్థాలీపులాక న్యాయముగా కొన్నిమాటలు చెప్పుచున్నాను.

బారిషుతక్తాలంటే వ్యవహారదర్పణము, సర్కారువారి ప్రోగ్రాం; వ్యవసాయనిమర్శని, జమాబందీయాధారము. ఈ బారిషుతక్తాల యాధారములవలనే సర్కారువారికి లక్షలకొలది రూపాయలవసూలు, లేక నష్టము గలుగుచున్నది. అటులనే రైతుల లక్షల రూపాయలనాఫీ లేక దండుగలు గూలుచున్నవి. పంచములు పండలరూపాయల అంచములబ్బుచున్నవి. బారిషుతక్తాలు సున్నితమైన త్రాసు. రైతురాత్రింబవలు మాటని దుచేనేద్యము చేసుకొన్నను, ఒకరోజు కుంటకు నీరుపారినదని కరణముగారు కలమాడిన సగమురకమునుగూలును. అటులనే ౧౫ రోజులు నీరుపారిన సగమురకము, ౨౦ రోజులునిండిన సాంతమురకము వసూలగును. ఒకరోజు నీరుపారినదపారని వ్యవసాయకునికెరుక, దేవునికెరుక పటేల్పట్వారీలు బారిషుతక్తాలభయము జూపి జమాబంది మామూళ్లను, సర్కారీఋణములో సగమురకము మాఫీచేయించగలమని అందులో సగము రైతునుండి పుచ్చుకొనుచున్నారు. కుంటను పారినను పారనిదానిని పారినదని ఒక్కొక్కదఫా అమల్ జేసి, తరీరకము పొందుచున్నారు. రైతులుయివ్వరు. ఇచ్చిన యీపానితక్తా మేమేము గ్రహించుటలేదు. పట్వారీలుబారిషుతక్తాలకాయక, వ్రాసినవానిని ఎవరుజాడకుండా తాము

హారాజులకు అర్జీపెట్టి ప్రతివారము తహసీల్ కచేరినుండి బంపిన బారిషుతక్తాల పత్రమునే రాజులు కొంతవరకు గ్రహించుచున్నారు. ఇక పట్వారీ బారిషులగురించి కొంతవిమర్శింతము.

పట్వారీదఫ్తరములో ఒకపుస్తకమున్నది. దానినంబరు 33 కలిగియుండును.

కరణములను యీఅర్థమును బారిషుతక్తాలపరిగా బంపర నిర్ణయమైన ప్రశ్నించిన, మాకెప్పుడు లెక్కచేలెక్కలు, ఆలెక్కల మంద్రాబాదు! ఒక దానిమీదాక ఒక దానికిలు వరు. ఏజానుల పెరమెరవలన మాకాలముగడుచుచున్నది. మాలీపటేండ్లు మహారాజులవలె యిండ్లలో కూర్చుంటారు భూముల పైకిపొళ్లి తనఖీచేయరు. నిరడీనుండి దొరలు చెరువుకుంటలకు ఏతారీఖు ఎంతనీరువచ్చినది చెప్పరు, కొన్ని చెలు మాకుజమాబంది దానిని తప్పించుకొనేటందుకు రకములను ఆదికొరగానే ఆ తక్తాలు వ్రాయవలెను, వానిని ఆయా సంబంధం లేగదారవద్ద సక్కైన, ఆనేపంతకము నేయించవలెను. చుట్టుదేవతల పూజించి, మెప్పించినపోఖజాదాఖలు జేసేవరకు తల ప్రాణము తోకకువచ్చును. నాలాఖరుఖారీజుం ఖాబిలాకొరకు కొంతకాలయాపనము, ప్రతిమాఖరాజులో పట్వారి హాజరుకావలెను. మరల క్రొత్తపుస్తకముల కట్టివ్రాయవలెను. ఇందులో వానకాలము సమాప్తము. ఇక బారిషుతక్తాల వ్రాయుటకు మాకసవముకు దొరకదు." అంటే బారిషుతక్తావం 33 కొవున పట్వారీ ౩౦ పుస్తకములు వ్రాసినపిమ్మట దాని వ్రాయవలెను. పేకారెసంగతి ఆకారెలో వ్రాసినయెడల పటేల్ పట్వారీలకు ముందేగాని లాభములేదు. చేయిగోసి చెతికిచ్చినటుల వ్రాయగూడదు. అనిఅనుభవజ్ఞులుకొందరందురు. నిజముగా ౩౩ తక్తాకర్తవ్యము ఇపుడు బహిరంగమైనది. అభానూను సృజించిన ప్రష్టకుబారిషుతక్తా అత్యుపయుక్తమని. మరియుకాలమునకు ముట్టమొదట దీని నేవ్రాయవలెనని, అర్థికాధారమని అప్పుడుస్మరించియుండక పోవచ్చును ఇప్పుడానంబరుమార్చి ౧ చేయవలెను ఎందుకనగా యుండుగా దీనిని నాలుగునెలలువ్రాసి దానిసారము వేరం ౩ లో వ్రాయుచుందురు, పట్వారీదఫ్తరములో బారిషుతక్తాకున్న ప్రాధాన్యమింకొక దానికిలేదు. కావున దీనిమార్పుచే దానిని వ్రాయుట ముఖ్యము.

౧ ప్రస్తుతము బారిషుతక్తాలలో చెరువుకుంటలక్రిందికరీ నేద్యమునంబర్లమాత్రమే వేయుచున్నారు. ఇక మీదబావిక్రింది తరీ మరియు కాగాయితి నంబర్లు, ఇంకముఖుష్కీనంబర్లుకూడ వేసి ఫలానినంబరులో ఫలాని రైతునున్న ఫలానిఫలాని విత్తనముల ఇన్నియెకరముల నేలయందు అల్కాయెను అని వ్రాసినయెడల కొంతవరకు భూముల కడముల సాఖ్యము, మరియు పైనుఎంతనేద్యమైనది పై యధికారుల తనఖీ చేయుటకును సుబట్టి ధృవపడును.

౨. కృత్తికకార్తి నుండి బారిషుతక్తాలు వ్రాయవలెనని పాలకుండున్నది. కాని కొందరు వ్యవసాయకులు అశ్వినికార్తి నుండియే తరీపనులారంభము చేయుదురు మరియు ఖుష్కీ చేల లోచెట్లుగొట్టుట, పెంటపెట్టుటకూడా మొదలగును. కావున అశ్వినికార్తి నుండి బారిషు తక్తాలు ఆరంభము చేసినయెడల సర్కారువారికి వ్యవసాయకులపనులు, పశువులస్థితి, మరియు ఆనాలకువారికి రైతుమొక్కుఖ్ఖకూడ బోధపడును.

౩. ప్రతిబారిషుతక్తా కార్తి ముగిసిన తెల్లవారి వ్రాసి ఆ యానంబర్ల సంబంధ వ్యవసాయకులసంతకములు ప్రతి యాధారముక్రింద దీసుకొనవలెను, దీనినుండి రైతునకు తనఖుబ్బునుకరి యుతొ మసిసుదీసుకొన్నది తెలిసియుండును. పట్వారిఇష్టప్రకారము వానిని పునఃసృష్టిచేయజాలడు.

౪. ప్రస్తుతముపట్వారీలు ఒకతహసీల్ కచేరికే బారిషుతక్తా పంపుచున్నారు జమాబంది సమయమున ఆక్షేపణములజించివేసి మరలఅనుకూలముయున్నకొత్త క్షేపణములకల్పించి సర్కారీకి, రైతులకు నష్టము చేయుచున్నారు కానతహసీల్ కేగాక డివిజన్ జిల్లాలకుగూడ ఒక్కొక్క ప్రతి బంపుట మంచిది బారిషుతక్తాయుక్తనికత్క్షణమే తహసీల్దారుమరియు తాలూక్దారులు స్వయముగా హాజీసయి కొంతవ్రాసి దస్తఖతుజేసి మొహరువేయించి వెంటనేబారిషుతక్తాల విశేషములకొన్ని పుస్తకములపయి స్పష్టముగానే గిర్దావరుచే వ్రాయించి తనఖీచేయించవలెను. ప్రతిపాలికెగలో ఒక పుస్తకమందు తాలూకా మొత్తమునమూనా, ఆనమూనా చెరువుకుంటలన్నియు వ్రాయవలెను అతక్తాలనాక్రమసంఖ్య, ఆధారముపేరు, నిండినప్పుడేదిను,ఎంతైనది. తనుపరికారుల పేరువ్రాసి ఉండవలెను అప్పుడాయము డింగారావరకు వచ్చేబారిషుతక్తాలలో ఏకార్తిలోఏయాధారమునకు ఎంతనీరువచ్చినదో చూచి ఆయాకొలతలలో నాపుకొనవలెను తర్వాతజమాబందీనెగోమూనాఆరే నమోనాపుస్తకముండవలెను, కానిండినప్పుడుండే నీటికిబదులు ఎన్నిసెలలపంటలకునదిను ఏకునిండెమెఖావాలలో ఆయాకొలతలను ఎన్నిదినములుసర్కారీనీరు పారినదియు వ్రాయవలెను. యీఅంకెలమొత్తముజేసినయెడల జమాబందీలో సులభముగా పొరకా సంగతి తెలియును] బట్వారీలుపంపిన బారిషుతక్తాలను వేరువేరుగా ఉరిగా మిసల్ గట్టించి, ఆమిసళ్లను అధికారులలాక పెట్టెలోబెట్టించి యీపెట్టెబీగముచేయించ కచేరీయాధికారివద్ద ఉంచుకోవలయునేగాని ఉపాధ్యాయులకుగిరా ఉద్యోగులకివ్వకూడదు. ఆతక్తాలనకలుకోరినవారికి అధికారితన

సంతకముచేయించి యిప్పించవచ్చును. రైతుజమాబందీ, మామూలుగోచాలల్లాలో లేకనయెడల అబారిషుతక్తాలబట్టి వంటగా నెత్తుకొని తుటకూడ కులభసాధ్యము. ఉభయులకు కాలము తప్పును.

౫. బారిషుతక్తాల ప్రతియొకటి ఆయాగ్రామముల చేరియుండవలయును. వ్యవసాయకులు తమకేమయి నఅనుమానమున్నయెడల వెంటనేచూచుకొనవచ్చును. మరియు అధికారులుదౌరావచ్చినయెడల పటేలుపట్వారులుహాజరులేనప్పటికి తనఖీచేసుకొనవచ్చును. ప్రతిగ్రామంవారొల, పనుల తహసీల్ కచేరిలో ఉండును, ఆక్షేపణములను అధికారులుఎప్పుడు వెంటనుంచుకొనవలెను.

౬. వానకాలములో ఏతేదియొంతవానపడినది, ఏయేచెరువుకుంటలకెంతనీరువచ్చినది. ఏతారీఖునుండి నీరు పారినది, ఏతారీఖునీరుబందుఅయినది మొదలయిన విషయములన్ని యేరోజుకారోజు వ్రాసి నీరుపారుటకారంభమయినరోజుఆయారయితులసంతకములు సాక్ష్యమునకైగారలతో సహా ఆపుస్తకములో ఉండవలయును. ఆపుస్తకము ప్రతియొక్క దినచర్య [రోజునామ్చ]గా భావింపబడును, తర్వాత కార్తిముగిసిన వెంటనే వారి ఆయాధారములలోపలికి ఎంతనీరువచ్చినది, ఎన్ని దినములుపారకముఅయినది సర్కారీ బారిషుతక్తాలో వ్రాయవలెను.

పైనుదాహరించిన తహసీల్ కచేరి జమాబంది నీగలో ఉండేపుస్తకము నమోనాగ్రంథమొకటి గ్రామముదప్తరములోకూడనుంచుకొని, ఏకార్తిలో ఎన్నిదినములు నీరుపారినది గోష్వారతీసుకొనిన, అనవసరమైన ఉరవాలన్ని సహాయిగా వ్రాయుట తప్పును.

౭. ప్రస్తుతము బందోబస్తువారు ఏర్పాటుచేసిన చెరువుకుంటలవగైరాలనే బారిషుతక్తాలలో వ్రాయుచున్నారు, జమాబందిలో క్రొత్తకుంటలేక జాలువీరువలన తరీనేద్యమైనదని శివాయి జమాబందీదండుగలు గూల్చుచున్నారు. కావున ఏర్పాటుఒక్కవిలేనివి (మొఖర్రరా, గైరుమొఖర్రరా) వగైరా, పార్కముజల్లాలు, మరియు పార్కమైనవంటివన్ని, బారిషుతక్తాలయందు జూపవలెను. బారిషుతక్తాలయందు లేని అమల్ దండుగ రైతులపై బడగూడదు.

౮! బారిషుతక్తాలవ్రాయుట, నేద్యమైన నేలల జాముట మాలీపటేల్ కర్తవ్యమని నిర్ధారణచేయవలెను. అతడు లేనప్పుడు పోలీసుపటేలు కర్తవ్యమని, పట్వారీపటేండ్లపై తనఖీచేయవలెనని ఏర్పాటుచేయవలెను పట్వారీగ్రామములో లేనప్పుడుగూడా తక్తాకార్తి ముగిసిన తెల్లవారి సక్రమముగా వ్రాసి పటేండ్లు సంతకములుజేసి రైతులచేవ్రాలుపొంది పంపుచుండవలెను. కరణము గ్రామములో ఉన్నప్పుడు ఆయన సంతకముండవలయును. అన్ని ప్రతులమీద వ్యవసాయకుల సంతకములుండవలెను. ఒక రైతు ఊరికిపోయినయెడల అతని సంబంధీకునితోతీసికొనవలెను రైతులు లేవందువలకొబంపుటకు ఆలశ్యమయినదని జెప్పగూడదు. మరియు రైతుదస్తఖతు బెట్ట ఇవ్వకయుండేవాడనికూడ విడువగూడదు.

౯. బారిషుతక్తాలయందు జూపే ప్రతియాధారమును వానకాలమంతా అమర్దాదునుండి ఆబాదివరకు అధికారులు తనఖీచేయవలెను. అబ్కారు [illegible] నెలవరకు కుంటలలో నిలుండదు. వరిపయిరుల గోయుదురు. లేనిపోని అనుమానములు దప్ప అప్పుడే తప్పుదొరకను కావున ప్రతికార్తికి తనఖీకావలెను. ఒకప్పుడు గిర్దావరు ఇంకొకప్పుడు తహసీల్దారు లేక తాలూక్దారు ఎవరైన ఒక అధికారి తనఖీచేయ్యవయిన భూమి పయిగావలెను

౧౦. పల్లెలయొక్క యోగక్షేమములు వారమునకొకసారి నిజముగా తెలుసుకొని పయికివ్రాయుట తహసీల్దారుల కర్తవ్యము కావున ప్రతిమంగళవారమొక తక్తాపోలీసు పటేలుగడీ చెప్పించుకొని వానిసారాంశము వ్రాయుట ఆ తరువాత తహసీల్ కచేరి దూరమున్న గ్రామములవారు పోస్టుజాన్లన బంపవలెను జాగిరుమరియు ఇజారఇంక [illegible] తాలలుండినాను తిరిపోరురావలెను, పోలీసుపటేల్ రిపోర్టులో ఫలానితారీఖున ఇంతివానపడి, ఫలానిఫలాని చెరువుకుంటలకు ఇంతనీరువచ్చినదని వ్రాయవలయును, ఈసంగతి రోజునాంచాలో దీలుఎహిగొకూడ ఉండవలయును దానిపయి పోలీసు అధికారుల తనఖీకూడ ఉండవలయును. పటేల్ పట్వారీ బారిషుతక్తాలు అన్నిశాఖల అధికారులు తనఖీజేసి తమసంతకములుపెట్టుచుండవలయును. అందులో ఏమాత్రము అనుమానమునున్న వెంటనే తహసీలుకచేరికి రిపోర్టు ఇవ్వవలెను

౧౧. బారిషుతక్తాల సకలప్రపంచముయొక్క స్వామ్యముయొక్క యోగక్షేమముల నివేదిక, కావున వానివిచారించుట విమర్శించుట ప్రమానవునివంతు కనుక ప్రభుత్వమువారి అన్నిశాఖలఉద్యోగులు తనఖీచేయవలెనని యు. ఒక ప్రతి ఆయాగ్రామములకు పేరులయందుండవలెనని యు ఇంతియు నేద్యమయిన నేలల వివరముకూడ బహిరంగపడుటకు రైతులసంతకములు తీసుకొనవలెనని పోలీసునుగూర్చియు సర్కారీవారికాలలు, పోలీసురాజాలు అన్ని గ్రామములనుండి ఆయాశాఖలవారు బారిషుతక్తా తెప్పించుకొనుట ముఖ్యము.

౧౫ తహసీల్ కచేరినుండి తయి కచేరీలకు ఎన్నివిష యములు వ్రాయుటలో అసంగతులున్నియు పోలీసుపటేల్ వారమునకొకసారి, పట్వారి ౨ వారములకొకసారి బంగ్లా కుంపవలయును.

౧౬ తహసీల్ కచేరిబారు విశేషములు జరిగినగ్రామమును అభిప్రాయమునుబట్టి ప్రయక్త వ్రాయవలయునేగాని ఆ వగోలుగా వ్రాయగూడదు.

౧౮ మసేదారుగారు మరియు తాలూక్దారుగారు బా రమూతక్తాలనుండి రైతులకెనిరికతులు కమనించుచు ఈయేడు ఇంతవరకంబరాయిందపేయబడెను. జమాబందిలో బాపులక్రిం దినంబర్లు పెవ్వయు గానివానికి మాఫీచేయబడెను—మొదలైనవా టిని గూర్చి తాలూకాలకు వెంటనే ఆజ్ఞయివ్వబడెను. మహాక మేసర్వాకారి అజపొందవలసినవానికి వెంటనే అజపొం దవలెను. అలస్యమైనయెడల వానలులేక చేనులెండిపోవుటవల్లను వ్యవసాయకులు మలమలమాడుదురు. అప్పులపాలగుదురు అత్మహత్యలకు గడంగుదురు. ప్రభుత్వమునకు ప్రజలు రాకిషు కొరకే యాధారము. కొవ్వున ఉభయుల కుశలములు గ్రత్త ఇందులో ఇమిడియున్నది.

౧౯ ప్రజలు ప్రభుత్వము ఎంతవరకు శాకిమూలక్తాలపు పయోగము గ్రహింపరో అంతవరకు ఏవ్యవహారము సుస్థిర పడదు.

భారతచక్కెర వ్యాపారసంఘము

కలకత్తా, సెప్టంబరు ౨౫:—

భారతదేశమునందున్న చక్కెరవర్తకులందరు క్రిందటి నెలలో కలకత్తా కాన్పూరులందు సమావేశమై భారతచ క్కెర వ్యాపారసంఘమొకటి యేర్పాటుచేయనిశ్చయించి రి. క్రేడు డిస్పూట్సు అక్టుననుసరించి యీబోర్డు రిజిస్టరుచే యబడును. కలకత్తాపంపుకొనవచ్చును. ౧౯౩౯ సం॥ జనవరి నెలనుండి బోర్డుపనిచేయును.

తిరువాన్కూరులో గ్రంథాలయములకు ఆజ్ఞ

తిరువేంద్రము, సెప్టంబరు ౨౪:—

తమ ద్రవ్యసహాయముగోరు గ్రంథాలయములకును, ప త్రికా పఠనాలయములకును గల నిబంధనలకు తిరువాన్కూ రు ప్రభుత్వము మరియొకనిబంధనను చేర్చినది. అదియిట్లు న్నది.—

ప్రభుత్వసహాయమును పొందుచున్న రీడింగు రూములు లైబ్రరీలయొక్కయు అధికారులు, వారి భవనములకు గాని, లేక ఆవరణ గాని తత్కార్యాలయముయొక్క సర్వసాధారణమైన పనులకొరకుగాక మరేసమావేశముల కైనను నిచ్చునప్పుడు బ హుజాగ్రత్తగా యుండవలసియుండును. ఆ తిరువానులుగనుం డువారు వ్రాతమూలమున లారిసమావేశ ముఖ్యోద్దేశమును, ఏ గంటలోదానిని ముగింతురో తెలియజేసినవారికే అసలను ని వ్వవచ్చును. అయితే ప్రభుత్వమునధిక్కరించుటకు రాజకీయాం దోళనము సలుపువారికిని పలుసంఘములకు వైరములను కలిగిం చువిషయములను చర్చించువారికిని సహాయము పొందుచున్న పఠనాలయములయొక్కయు గ్రంథాలయములయొక్కయు అ ధికారులు. వారిభవనములుగాని, ఆవరణలుగాని యింతమాత్ర ము నీయరాదు.

బంగారు ధర పెరుగునా?

బొంబాయి, (ఉపా)

గతమూడు సంవత్సరములనుండి భారతదేశమునుండి, అండిజ, ప్యారసు, న్యూయార్కులకు బంగారము ఎగుమతి చే యబడుచున్నది. పల్లెలనుండి బంగారము పట్టణములుచేరుచు న్నది. ౧౯౩౬సం॥లో మాదిరిగా ప్రస్తుతము లేకున్నను, బంగా రమింకను పల్లెలనుండి పట్టణములుచేరుచున్నది. ఒకమాసము నుండి బంగారుఎగుమతి తగ్గినది. ఎగుమతిసాంతము తగ్గునాయ ని బంగారువ్యాపారస్థులు తహతహపడుచున్నారు. భారతదే శమునందున్న బంగారమంతా ఖర్చయిందని చెప్పుటకు ఎవరు సాహసింపరు. ఎగుమతిధరకంటె హెచ్చుధరకే బొంబాయి వర్తకులు బంగారముకొని నిల్వచేయుచున్నారు.

ఈసందర్భమున చునిలాల్ మెహతాగారిని ప్రశ్నింపగా నాలుగువారములనుండి బంగారుఎగుమతుల సాంతము తగ్గినదని యు, ఇందులకుకారణము బొంబాయిధర ఎగుమతి ధరకంటె ఎక్కువగానుండుటయేయనియు సమాధానమొసంగిరి.

బొంబాయి వర్తకులుమూడు ౧౦లేక ౧౨లక్షల తుల ముల బంగారమునునిల్వచేసిరని మెహతాగారు తెల్పిరి పల్లెల లోనుండిఇదివరలోమాదిరిగా బొంబాయికి బంగారముచేరుట లేదని మెహతాగారుఒప్పుకొనిరి. బంగారముధర ఇకముందు తగ్గునని భావించియే ప్రజలుతమబంగారమును అమ్మివేసిరి.తగ్గి న వెంటనే మరలకొనదలచిరి. ధరతగ్గక, [illegible] నిలిచియుం డుటకు ప్రజలంగు త్రించిరి. అందుచేతఇదివరలోమాదిరి ఎక్కువ గాఅమ్ముటలేదు. ఎగుమతిధర హెచ్చినచేగాని ప్రజలనుండి బంగారము అమ్మకమునకురాదని మెహతాగారు భావించిరి.

భారతదేశబంగారు ఎగుమతి ఒక్కపారిశ్రామికులకల్ల తెరింగుక్రిందమీయైనది. అండన్‌లోనివిలువకర్తలు తహతహ పడుచున్నారు. దీనినిబట్టిచూడగా అండన్, పారిస్, న్యూయా ర్కులోని అర్థికవేత్తల బంగారుదాహముతీరలేదని స్పష్టమగు చున్నది.

బంగారుధర హెచ్చునాయని ప్రశ్నింపగా హెచ్చునని చెప్పుటకు తగినఆధారములు కన్పించుటలేదనియు, తగ్గదని మాత్రముచెప్పగలననియు మెహతాగారు తెల్పిరి. బొంబాయి వర్తకులు ధర హెచ్చునను ఆశతో బంగారమునునిల్వచేసిరి. వీరి కోరికననుసరించియే ఎగుమతి నిలిచిపోయినది. ఇకముందుధర హెచ్చవచ్చుననికూడ మెహతాగారు అభిప్రాయమును వెల్ల డించిరి.

పోతనూరు ఇండ్ల సోదా

ఏలూరు సెప్టెంబరు ౧౫;—

సి. ఐ. డి. స్పెషల్ బ్రాంచి ఇన్స్పెక్టరును ఏలూరుతా లూకా పోలీసు సర్కిలిన్స్పెక్టరుగారును, ఒకబస్సునిండా రిజర్వు పోలీసులును గలిసి నిన్న యుదయమే పోతనూరుగ్రా మమునకుబోయి అచట శ్రీయుత కొమ్మారెడ్డి చినలింగనేయు లుగారి ఇంటిని, గ్రామమందలి వాఙ్మయసమందిరమును సో దాచేసిరి సోదాయైనపిమ్మట కాంగ్రెసువిజయము, దేవికోట, జాతీయగీతములు నవయుగారంభము మొదలగు ౨౦ పుస్తక ములు దీసికొనిపోయిరి.

[ఆంధ్రపత్రిక]

గణపతిని ప్రతిష్ఠించిన ముస్లిం

నాగపూరు సెప్టంబరు ౨౫:—

ఈయేట నిచ్చట గణపతిపూజలు విశేషమేమన జిల్లా కౌన్సిలు స్కూలులో ముస్లిం ఉపాధ్యాయుడు గణపతిని ప్ర తిష్ఠించి పూజలుసలిపెను. షేక్‌సేను మహమ్మదుషరీఫ్ పూజను చూచుటకు అనేకముస్లిములుకూడ వచ్చియుండిరి.

పోయినయేడుకూడ గణపతికి మొక్కుకొనగా కుమా ర్తె విశ్వసించినదని ఒక చింద్వారా ముస్లిం మిల్లో పూజలు సలిపెను.

అలిఘర్ యూనివర్సిటీ పట్టభద్రుడు పగటిదొంగ యగుట

కరాచి, సెప్టెంబరు ౨౬:—

నానారాజధానులకుచెందిన మోసగాండ్రు దొంగలు, మొదలగు వారియొక్క కార్యములను గురించిన సంగతులు వివరముగ వెలియుచున్నవి. కొందరినిఅరెస్టుచేసినందున పట్ట పగలే నేరములనొనర్చుటకై యేర్పడిన యొకగొప్పకుట్ర, వె లువడినది. వారు దొంగిలించిన వస్తువులను బొంబాయి నగర మున అమ్మివేయుటకును వారివారిఏజంట్లునుగలరు. విద్యావి హీనులేగాక విద్యావంతులునుకూడ ఈ అరెస్టయిన వారిలో గలరు. వారిలోనొకడు అలీఘురువిశ్వవిద్యాలయపట్టభద్రుడు ప్రధానముద్దాయిలు ఇరువురును బొంబాయిలోనిదొంగ లను రాము చెందినవారే. మొదటిఅతడు అగాఖానుగారి బం గళాయందుజరిగిన రూ ౬౦౦౦ దొంగతనమునకు పూచీ దారుడు.

౩౦ మైళ్లు చుట్టు అగ్నిపర్వతము

ఫాదరు బెర్నార్డు ఆర్. హబ్బర్డుగారు ముగ్గురుయువకు లతోకూడ మర్గముగు అలుస్కాకొండలనెక్కి అచట ౩౦ మైళ్లుచుట్టుకొలతగల అగ్నిపర్వతమునుచూచిరి. ప్రపంచము లోనిదిమిక్కిలి పెద్దఅగ్నిపర్వతము.

౪౦ యేండ్ల వయసులోగా ౨౨ మంది బిడ్డలను కనుట

లిబ్బనులో పెడోరిజాఅడెమెరీసులను సామె కిప్రుడు ౪౦వయేడు జరుగుచున్నది. ఆమెకిప్పటివరకు ౨౨మందిబిడ్డ లుపుట్టిరి. వారందరును జీవించియున్నారు. ప్రత్యకొన్పునకు ను ఆమెలిబ్బను ప్రసవవైద్యాలయమునకెవెళ్లును. ఇపుడు ౨౩ వబిడ్డను కనుటకామె మరల నచటికివెళ్లినది.

ఖైదులోనేపుట్టి ఖైదులోనే వసించుట

నాగపూరులో వయసుగాడఅనునతడు ఖైములోనే పుట్టి ఖైదులోనేపెరిగెను. అతనికిఖైదీయొక్క అతనితల్లియునుతండ్రి యునుగూడి తరచుగా ఖైదులోనేయుండెదరు. వనుగాడకు ౨౦యేండ్లున్నవి. వీటిలో౧౫యేండ్లు ఖైదులోనే గడచినవి. ఈ సారిమరలనతనికి పదియేండ్లు శిక్షవేయబడెను.

గ్రుడ్డివానికి ప్రార్థనవలన మరల చూపువచ్చుట

విలియంవార్మను అనువానికి అంధత్వమువచ్చినది. ప్రసి ద్ధులు పరీక్షించి నిర్గుడ్డితనముపోదనిచెప్పిరి. అతడురాత్రిం బగలురామనునాతనుండ భగవంతుని ప్రార్థింపసాగెను: అం ధత్వ ఇపుడు పడికన్ను కొంతవరకుకనబడుచున్నది. పగటిపూట వెలుతురులో ఎదురుగానున్న వస్తువులు మసగగాకనబడును.

భగవద్విశ్వాసముచె విషముపోవుట

అమెరికాలో సిల్వియాలో అల్ఫ్రడ్‌టేషరుఅను [illegible] రవు ఒకపాదుచర్చిలో ముపన్యసించుచు భగవద్భక్తులకు విష జంతువులవలనకూడ నెట్టిఅపాయమునుకలుగదని తెలిపి [illegible] నొకత్రాచుపామును తోకపట్టుకొనిపైకెత్తెను. అది [illegible] చోట్ల అతనినికరచినది. అతనిశరీరమంతయును వాచిపో [illegible] నది. నాలుకకూడవాచిపోయినది. అటువంటిసమయములోకూడ నతడు [illegible] చికిత్సనుచేయించుకొనలేదు నమ్మకభగవంతుడేకాపాడును [illegible] అతడనెను. అతనికిఆరోగ్యముకలిగినది. అతడు మరల [illegible] వచ్చిప్రార్థనచేసెను. ౧౮నెలల క్రిత మతనిభార్య ప్రసవమై [illegible] అమెకుచికిత్సచేయించుటకతడంగీకరింపలేదు. ఆమెమృతి [illegible] దినది. ఆమెకువిశ్వాసములేదని అతడనెను.

వింతలు, విశేషములు

విషవాయువువల్ల అర్గురు చనిపోవుట

కపుర్తలా సంస్థానమునందలి ఒకపట్టణమునుండి [illegible] నవారలిమన, ఒకఆడవిలోకొందరుకూలీలు పొదలనునరు కుచుండిరి. అందొకడు నాగసర్పమును బెలుకడి ప్రక్కనున్న [illegible] యొకపొదలోనికిదూరెను. పాముచుట్టయటికితోయుటకై [illegible] రాపొదనుకుపులబెట్టిరి అమండుచున్నపొదనుండి విషము [illegible] మూడిన పొగవచ్చినది. దగ్గరయుండి తెలియక ఆగాలిని [illegible] సించినందుచేత వారిలో అర్గురు వెంటనే మరణించిరి.

ఇంటిపైకప్పులమీద ప్రసవములు

రెండువారములనుండి మరలగంగాప్రవాహముచే మా గీరుపర్ డివిజనులోని ౧౫౦చదరపుమైళ్ల విస్తీర్ణముగల ప్రదేశ ఓటమునిగిపోయెను! నూటికింపంతువ యిండ్లుకూలెను.

బస్తీయందు ౨౦౦గ్రామములు చాల నాశనముగాబడ ని, గంగానదికిఉత్తరముననున్న ౩౬ఉపల్లెలవాసులు యింటిపై ప్పులమీదను, చెట్లకొమ్మలమీదను నివసించుచున్నారు; [illegible] ములపర్యంతము ఆహారములేక పస్తులుపడుచున్నారు.

ముగ్గురు స్త్రీలు యిండ్ల పైకప్పులపైననే ప్రసవించి పొలములలో మురుగుచున్నపైరును, చచ్చి క్రుళ్లుచున్న జం దుర్గంధమును వారిజీవితములను దుఃఖభాజకములుగ చేయు న్నవి. పశువులుగడ్డిలేక చావనున్నవి.

హరిజనస్త్రీకి రాళ్లు పుట్టుట

కృష్ణాజిల్లా దివితాలూకా శ్రీకాకుళం శివారు మూల నేనిదారిపాలెం, హరిజనవాడయందు, ఒక హరిజన స్త్రీ ౧౯-౯-౩౮ లేదిని ౨ పసుపువర్ణముగల ఒక ఎరుపువర్ణముగ రాళ్లు పుట్టియుండెను. „ఆంధ్రభోజునిచే సుప్రసిద్ధినొందిన చ త్రప్రసిద్ధమైన „శ్రీకాకుళం" ఇటీవలనూన ఇట్టివింత కలుగ టచే పరిసరగ్రామములనుండి జనులువిశేషముగా వెడుచూ తూవిచిత్రమును అరయుచున్నారు.

[ఆంధ్రపత్రిక]



హిందువులతో కష్టార్తుల ప్రధానమంత్రి సంప్రతింపు

సిమ్లా సెప్టెంబరు ౨౮:—

కాశ్మీర్ లా ప్రధానమంత్రి సర్ అబ్దుల్ మహమ్మదుగారు సంస్థానములో వివిధసంఘముల నాయకులను ౨౫ మంది కాహ్వానించిరి. వారిచ్చటికివచ్చియున్నారు. కలవర మెక్కువగానున్నప్రదేశములు సంస్థానమునకు వర్షాకాల రాజధానియునగు జమ్మూనుండి చాలమంది పిలువబడిరి.

హిందూనాయకులలో కొలతరాం గయునేషర్ సింగుగారుకలరు. వీరరెస్టుచేయబడి జైలులోనున్న హిందూనాయకులు సమావేశములోపాల్గొని తమపక్ష ప్రవాదన తెలుపుటకై విడుదలచేయబడిరి.

మహమ్మదీయసభ్యులు సిక్కుసభ్యులు, హిందూ వ్యవహారములెరిగిన సంస్థానోద్యోగియుకలరు. అభిప్రాయ భేదములుసమసి అనుకూల్యము కుదురుననిఅధికారులాశించుచున్నారు

వీరభూమి కుట్రకేసు శిక్షలు

సూరి, సెప్టెంబరు ౨౮.—

౨౦మంది యువకులు విచారింపబడుచున్న వీరభూమికుట్రకేసులో స్పెషల్ట్రిబ్యూనల్ వారు తీర్పుచెప్పిరి. ప్రభుత్వమును దౌర్జన్యవిధానమువలన పడగొట్టుటకుద్దేశించి ధనముకొరకును ఆయుధములకొరకును అచ్చటచ్చట దోపిడులొనరించుచుండిరని వీరిపై నేరము మోపబడెను. వీరిని అరెస్టుచేసిన సమయమున పిస్తోళ్ళు బాంబులు, రివాల్వరులు మందుగుండ్లు అరాచకకరపత్రములు దొరికెను. సూరీజైలులో ౧౯౩౦లో ఈకుట్రవిధానము ఆలోచింపబడి, ౧౯౩౨వరకు నిరాటంకముగా సాగింపబడెను.

ఇద్దరికి ద్వీపాంతరవాసశిక్ష విధింపబడెను. ఒకనికి ౧౦ఏండ్లకఠినశిక్ష విధింపబడెను, ఒకనికి ౭ఏండ్లు కఠినశిక్షవిధింపబడెను. నలుగురికి ౬ఏండ్లకఠినశిక్ష, ౯మందికి ౪ఏండ్ల కఠినశిక్ష విధింపబడెను, ముగ్గురిని వదలివేసిరికాని వెంటనే బెంగాలుక్రిమినలులా సవరణ చట్టముప్రకారము అరెస్టు చేయబడిరి

రూ౧౦౦౦ల బహుమతి

కలకత్తా, సెప్టెంబరు ౨౮.—

వ్యవసాయ పరిశోధకసంఘమువారు గోధుమధరలలో మార్పులకలుగుటకు కారణములను సమగ్రముగా వివరించెడు వ్యాసమునకు ౧౦౦౦రూపాయల బహుమతి యొసంగెదరు.

పోలీసు రాణాపై బాంబువేసినవారికి శిక్ష

కలకత్తా, సెప్టెంబరు ౨౮.—

మేనెల తేది నిందితులు షింపోయి పోలీసు స్టేషనుపై బాంబులువిసరిరి. ఒక సెంట్రీకానిస్టేబిలుకు గాయములు తగిలెను. ఇదిజరిగినచోటికి కొంచెమునగల, రక్తముకారుచున్న ఇద్దరు నిందితుల నరెస్టుచేసిరి. తరువాతమిగిలిననిందితుల నరెస్టుచేసిరి. ఒక ముద్దాయి వాజ్మూలమును ననుసరించి వెతుకగా దాచియుంచబడిన ౫ బాంబులు దొరికెను.

నిందితులలో నిద్దరికి; ౧౨ఏండ్లకఠిన శిక్ష విధింపబడెను. మూడవవానికి ౬ఏండ్లకఠినశిక్ష విధింపబడెను. శేషముద్దాయి విడుదలచేయబడెను.

ఇండ్లు కదలగూడదు

చిట్టగాంగు సెప్టెంబరు ౨౮.—

చిట్టగాంగు పట్టణములోనున్న ౧౨మంది యువకులపై ఒక్కనెలవరకు తమఇండ్లనువదలి బయటకుపోగూడదని అరాచకనిర్మూలన చట్టప్రకారము, ఉత్తరువులు జారీచేయబడెను. వారి అరాచకప్రచారము మాపుటయే యుద్దేశ్యము.

భారత కాంగ్రెసుమహాసభ యేర్పాటులు

భారతకాంగ్రెసు మహాసభనుజరుపుటకు మొత్తముమీద ౨౨౦౦౦ రూపాయల వ్యయమగునని సన్నాహసంఘమువారు కమిటీ [illegible] తెల్పిరి.

వరాలివ్రేతములసమీపమున గఫ్ఫారునగరమునునిర్మించుటలో పదేశములనుండివచ్చిన యింజనీరుల పర్యవేక్షణక్రింద వేయిమందిమనుష్యులు పనిచేయుచున్నారు. అక్టోబరు నెల ౨౦వ తేదినాటికాలములోగా పనిపూర్తికావలెను ఈ నెల ౨౬వ తేదిన సన్నాహసంఘసభజరుగును. అప్పుడుమహాసభకు అధ్యక్షుని యెన్నిక జరుగును. కల్యాణమ్మేనగుమూర్తి స్నేహలు ప్రెసిడెంటు [illegible] తోఅధ్యక్షుని యెన్నికయందు పోటీ లేనందున చర్చకు తావులేకపోవచ్చునని అనుకొనుచున్నారు. పూర్తిగా చెప్పవలసినవారిలో ఇంకొకరు ఆలోచించుచున్నారు. కాంగ్రెసువారు కల్పించుకొని [illegible] అంగీకరింపబడినవారలకొరకు అధ్యక్షునియెన్నికయందు తోడ్పడుదురని తెలియుచున్నది.

భారతకాంగ్రెసుమహాసభలో నాయకులాసనవట్టి ఉపన్యాసములనరవలెనో ద్వారా ప్రచారము చేయుటకు అనుమతినియ్యవలెనని సన్నాహసంఘమువారు రాష్ట్రీయ దొరతనమునకువ్రాసిరి. ఇంకనుజవాబురాలేదు.

భారతకాంగ్రెసుమహాసభ నిమిత్తము నిర్మింపబడిన పెండాలులో ముందుగా భారతకాంగ్రెసు సోషలిస్టుసభను జరుపుటకు అనుమతికోరగా కాంగ్రెసుసన్నాహసంఘమువారంగీకరింపలేదు. గానసోషలిస్టులు మరియొక పెండాలును కట్టించెదరు!

మహాత్ముడు కాంగ్రెసుకు రాకూడదు

వల్లభాయిగారి సలహా

బొంబాయి, సెప్టెంబరు ౨౫.—

గాంధిమహాత్ముడు కాంగ్రెసుమహాసభకువచ్చినచో మహాత్ముని ప్రకటనలోని షరతులనుగూర్చి ప్రతికూలముగా మాటలాడగోరువారు దాపరికములేకుండ మాటలాడుటకు వీలుండదుగాన మహాత్ముడు సభకు రాకుండుటయే మంచిదనివల్లభాయిగారు వార్ధాలో మహాత్మునితెలిపెదరనియు, పేటుజముచాలాలుబజాజ్ గారుకూడ కాంగ్రెసుమహాసభకు రాకుండుటనుగూర్చియే ఆలోచించుచున్నారనియు తెలిసినది. రాజేంద్రప్రసాదుగారు కొన్ని కార్యసంఘసభలకు రాలేరుగాన ఆసభలలోజరిగినవిషయము వల్లభాయిగారు వార్ధాలో రాజేంద్రప్రసాదుగారికి తెలిపెదరు మహాసభలో తీవ్రములగుచర్చలు జరుగునుగాన పనులుజరుగకుండపోవచ్చును. ఆటంకము కలుగకుండచేయుటనుగూర్చి వల్లభాయిగారు వార్ధాలో మహాత్మునితో నాలోచింతెదరు.

మిల్కు యుద్యమమునకు నిరుద్యోగుల సహాయము

కుంభకోణం సెప్టెంబరు ౨౮.—

క్రొత్తపరిశ్రమలను స్థాపించుటకు -లుకోశములు జాయటకై పరిశ్రమలశాఖల సమూలంగా సంస్కరించవలెననియు,ఇప్పుడు ప్రభుత్వోద్యోగులకిచ్చుచున్న జీతములు తగ్గించవలెననియు, ౨౦ఏండ్లను అందరు ఉద్యోగులు విరమింపవలసినదినిర్బంధించవలెననియు ప్రజలజన్మనిగ్రహసాధనములు అవలంబించునట్లు ప్రోత్సహింపవలెననియు, తంజావూరుజిల్లా విద్యావంతులగు నిరుద్యోగయువజనసభలో గావింపబడిన ముఖ్యమగుతీర్మానములు.

అధ్యక్షులు తమ యుపన్యాసమునందు, విక్రయముగల పంటలనే పండించినచో దేశమునకు రయితులకుకూడ లాభముండుననియు, ఉద్యోగములందుఎక్కువమంది దేశీయులనే నియమించవలెననియు ౫౦సంవత్సరములు ఉద్యోగమునందుండినవారిని విరమింపజేయవలెననియు చెప్పిరి.

రోజుకొక హిందూస్త్రీ అపహరణము

లక్నో హిందువుల దుర్గతి

౧౯౩౪వ సంవత్సరము జనవరినెలనుండి సెప్టెంబరు ౧౫వ తేదివరకు ఒక్కలక్నోలో మాత్రము అపహరింపబడిన హిందూస్త్రీలసంఖ్య మొత్తము ౩౦౩ అని తేలినది. అనగా సరాసరిలెక్కన రోజుకొక స్త్రీకంటె ఎక్కువమంది అపహరింపబడినారు.

పాముకాటు పోగొట్టినవానికి ౧౦ బహుమతి లిచ్చుటకు మరతు

బొంబాయి, సెప్టెంబరు ౨౮:—

మంత్రములచే పాముకాటును మాన్పవచ్చునని బొంబాయిలోని హాఫ్కిన్ ఇన్స్టిట్యూటువారు యొకరునమ్ముచున్నారు

పాముకాటుచే బాధపడుచున్నవారిని రక్షించుటకు ప్రకృతిసిద్ధమగు నవ్వుసవ్వను అవకాశమిమ్మనుచుండెను. అనేకమార్లు వారియొక్కరకు రాకపోవుటను మేముచూచియుంటిమని ఆసంఘముయొక్క సహాయాధికారి అనుచున్నారు. ఫార్మకాలజీ శాఖకుచెందిన డాక్టరుహాస్కా రాయలాణుట్లాడిరి. "బెంగాలునుండిబొంబాయికి వచ్చి పాముకాటును కుదిర్చెదను తమ్ముపరీక్షింపుడనియు కోరెను. పాముకరచినవ్యక్తిని అతడుచేసినమందులుచూపెను. చనిపోవుచుండిన ఆవ్యక్తికి అతనిమంత్రము వ్యర్థమాయెను. తరువాత ఆబెంగాలీడాక్టరుగారు, పాముకరచిన మానవుల రక్షింపగలరే గాని జంతువులను గాదనిచెప్పి తప్పించుకొనెను."

అందుచేత అంతులేని యిట్టివారికొందరనుండి తప్పించుకొనుటకై పాముకాటు వేయబడినకోతిని మంత్రముచే కాపాడినవారికి బహుమతిగిచ్చెదమనియు, అట్లుచేయలేనివారు ఆపరాధము నివ్వవలసియుండునని హాఫ్కిన్సంఘము నిర్ణయించెనని తెలియుచున్నది.

మంత్రసహాయమున పాముకరచినకోతిని కాపాడుటకు రూ ౧౦ వేలబహుమతి ఎవరికైనను నిబంధనలేమియులేక ఇవ్వవలెనని యిత్తునని తెలుపుట సరియైనదిగాదని తెలుపబడుచున్నది.

జనసనాంపంట తగ్గించు ప్రయత్నము

జనపనారపంటను క్రమక్రమముగా తగ్గించుటకు ప్రభుత్వమువారు కృషిసల్పుచున్నారు. జనపనారపండించెడు జిల్లాలో మంత్రులు తీవ్రప్రచారముచేయుచూరు అనధికార ప్రముఖుల సహకారమును అపేక్షించెదరు. వచ్చుసంవత్సరము ప్రభుత్వమువారు నిర్ణయించినపంటకంటే ఎక్కువగా పండించకుండునట్లుల రయితులకు వచ్చుచెప్పెదరు. ప్రభుత్వవుద్యోగులు, యూనియనుబోర్డు సభ్యులీవిషయముపై ఎక్కువశ్రద్ధ వహించెదరు.

జనపనారధరనుతగ్గించి, వస్త్రధర హెచ్చించిన పై ప్రయత్నము సఫలమగునని భావించుచున్నారు

జవహర్లాలు విడుదల దరఖాస్తుపై హైకోర్టు తీర్పు

అలహాబాదు, సెప్టెంబరు ౨౭.—

జవహరలాలుగారిని విడుదలచేయునట్లు ఉత్తరువుచేయవలెననికోరుచు అగర్వాలాగారు యిచట హైకోర్టులోపెట్టినపిటీషనును న్యాయమూర్తి కిన్సిగారు విచారణచేసికొట్టివేసిరి.

"అగర్వాలాగారివాదము సరియైనదిగాదు. జవహరలాలుగారిని తాత్కాలికముగా యింటిలోనుండనిచ్చినను అదివిడుదలగా భావింపబడదుకాని వారు జైలునిబంధనలకు విరుద్ధముకాదు ఖైదీలను తాత్కాలికముగాన నిర్లక్ష వెళ్లనియ్యవచ్చునని జైలు నిబంధనలలోలేదని అగర్వాలాగారు తెలిపిరి. వెళ్లనియ్యకూడదనికూడ జైలునిబంధనలలోలేదు కనికరమును చూపుటకు దొరతనమునకు అధికారమున్నది. దానిప్రశ్నించుటకు హైకోర్టుకు అధికారములేదు అధికారముండినను దొరతనమువారు అనవసరముగబట్టి యేఖైదీపట్లనైన కనికరమును చూపుచున్నారని దానినిగూర్చి ప్రశ్నించుట హైకోర్టు ప్రత్యక్షముగనెనపనికాదు అనిన్యాయమూర్తి తీర్పుచెప్పి పిటిషనుకొట్టివేసెను

దయ్యముచేసిన గాయము

వైద్యశాలలో మరణ వాఙ్మూలము

శ్రీరాంద్రపనాద నేబూఆను వృద్ధమహమ్మదీయుడు కలకత్తా నగరమునందు ఒకశాలలో నివసించుచుండెను అతనినివైద్యశాలకు గొనివచ్చిరి, అతని మెడమీద పెద్ద గాయముండెను. శరీరముపైన మరికొన్ని గాయములుకూడ నుండెను "హకారాలో చక బేగలో ఫకీరుచకాను ఘోషులేనులో ఒకయింటిలోనే నొంటరిగా నివసించుచున్నాను ఆయింటిలోనే నా భార్యయును ఆమెఅన్నభార్యయును ౧౫ నెలక్రితము చనిపోయిరి. చనిపోయినపిమ్మట వారిద్దరును తెల్లనిచీరలుకట్టుకొని గదులలోతిరుగుచున్నట్లు చూచినాడనువారు కనబడినది చూచినారు దయ్యములునాతో మాటాడెనుగాని నాకెట్టి బాధకలిగింపలేదు. ఇటీవల నేను ఒక నాముగ్గురి వలనతల్లుచుంటిని. హాలులో బుడ్డిదీపమును గదిలో హరికెనులాంతరు దీపమును వెలుగుచుండెను నేనుగదిలోనుంటిని. ఎవరోనికమ గదిలోనికవచ్చిరి నేను నా రెండుదీపములను ఆరిపోయినవి. అటవచ్చినది నాకొకమారె భార్యదయ్యమే అదయ్యము నామెడమీద ఎయిలేసి ఎడమప్రక్కను పెద్దమాంసపుముద్దను పీకివేసెను ఆపెట పెద్ద గాయమునది నేను దానితో కలియబడితిని అందువలన మరికొన్ని గాయములైనవి యీ దయ్యము నాను హానిచేయగలదనుకొనలేదు గాని నేడనే నన్ను గాయపరిచెను" అని వైద్యశాలలో మరణవాఙ్మూలమునందు చెప్పెను.

దేవుడున్నాడా లేడా?

నేను మదరాసు రాష్ట్రిమున దక్షిణభాగమున సంచారము చేసినప్పుడు దేవుడున్నాడను నమ్మకము తమకులేదని హరిజనులు కొందరు నాకెరింగించిరి. ఒకచోట హరిజనులు ప్రత్యేకముగా నొకదేవాలయమును కట్టించిరి. ఆ దేవాలయము వద్ద నొకవాడు హరిజనుల సభజరిగినది. ఆసభలో అధ్యక్షుడు దేవుడులేడని తెలుపుచు ఉపన్యసించెను. సవర్ణులు హరిజనులను అంతకఠినముగా బాధించుచుండుటవలన కలిగిన మనోవేదనవలననే కరుణా సముద్రుడగు దేవుడులేడని తెలుపుట కతడు సాహసించెను. భగవంతుడున్నచో యిట్టి అన్యాయము జరుగకుండ నతడేల చేయలేదు? అని అతడు ప్రశ్నించుట కొంతవరకు సకారణమే యగును.

„దేవుడు సత్యములేక యథార్థము అనునది కలదను నమ్మకముతో మనము సత్యాన్వేషణమునకు గడంగు నెడల అది మన జీవితోద్దేశములకు ప్రబలవిరోధకమై వాటిని భంగపరచదా! మీరు కొన్ని విషయములను నైతిక సత్యములని మాకుబోధించెదరు గాని మేమింకను అన్వేషించుచున్నాము. మేము సత్యమును కనుగొనకుండ ఒకనిబంధనయే సత్యమైనదని గాని మా అన్వేషణమునందు దేవుడొక్కటియే మాకు తోడ్పడునని గాని యెటుల నిర్ధారణగా చెప్పగలము.‟

అని మరియొకడడిగెను. అన్వేషణమునకు ఆధారము లగు నమ్మకములు కొన్ని లేనిచో అది సాధ్యపడదు ఏసత్యమును మనమంగీకరించనిచో మనకేజ్ఞానముగూడ కనపడదు. „ప్రపంచము కనబడుచున్నది గాన భగవంతుడున్నాడు భగవంతుడు లేనిచో ప్రపంచము లేదు.‟ అను సత్యమును అంగీకరించిరో పండితులును పామరులునుగూడ అనాదికాలము నుండియును పనిచేయుచుండిరి. మానవుడు సృజింపబడినప్పుడే భగవంతుడు కలడను నమ్మకమునుగూడ వానికి కలుగజేయబడెను. గాన మూర్ఖుడుగలడు ఆ విషయమునకంటెను మిక్కిలి దృఢముగా భగవంతుడు కలడను విషయ మంగీకరింపబడెను. సుస్థిరమగు నీ నమ్మకము వలన అలక్ష్యనములగు సమస్యలన్నియును విడిపోయినవి. మనదుర్దశ తొలగినది ఈ ఆస్తిక భావము మనజీవితమునకు శాంతినిచ్చుచు మరణమునుగూర్చి మనకు ధైర్యమును కలుగజేయుచున్నది. ఇట్టి నమ్మకముండుటవలననే సత్యాన్వేషణమునందు దాసక్తి అధికముగా కలుగుచున్నది. సత్యాన్వేషణమనగా భగవంతుని అన్వేషించుటయే, సత్యమే భగవంతుడుగూడ నున్నాడు. „సత్యమున్నది. ఇదివరకు సత్యాన్వేషణము కొనసాగించి సఫలులైనవారు తమ అనుభవమునుబట్టి విధించిన విఖ్యాతములగు నిబంధనలను చక్కగా శ్రద్ధగా కొనసాగించుచు నన్వేషణమును సలిపినచో మనము సత్యమును చూడగలుగుదుము అను నమ్మకము మన కుండుటవలననే మనము సత్యాన్వేషణమునకు పూనుకొందుము. అట్టి అన్వేషకుల ప్రయత్నము విఫలమైనట్లు చరిత్రలో చెప్పుటకులేదు. భగవంతుడున్నాడను నమ్మకము తమకులేనట్లు నటించిన నాస్తికులుగూడ సత్యమున్నదని అంగీకరించిరి. భగవంతునకు అనంతనామములు కలవు. వాటియన్నిటిలోను సత్యమనునది నాయకమణి కావున నాస్తికులు భగవంతుని సత్యమని పిలచిరి ఇది భగవంతుని నామమేగాని నాస్తికులు క్రొత్తగా పెట్టిన పేరుకాదు

భగవంతుడుకలడను విషయమెటుల సత్యమో అటులే కొన్ని ప్రధాననైతిక విధులుగూడ సత్యమైనవే భగవంతుడు కలడను నమ్మకముకలిగినచో వీటియందుగూడ సహజముగానే నమ్మకము కలుగును. కావున యీ నైతిక నియమముల నుల్లంఘించుటవలన చాలమంది చాలకష్టములను గురియగుట తటస్థించినది సాధనలు కష్టతరముగా నున్నవను కారణమున భగవంతుడులేడు గూడను. హిమవత్పర్వతముల నెక్కగోరునెడల వానికి కొన్ని పద్ధతుల నవలంబించవలసియుండును అ పద్ధతుల కష్టముగా నున్నంతమాత్రమున హిమాలయయాత్ర అసంభవమన అనగూడదు, ఆపద్ధతుల ననుసరింపగలుగుట కింకను శక్తిప్రయత్నములను చెయ్యవలెను. హిమాలయ పర్వతారోహణమే యింత కష్టతరమైనప్పుడు భగవంతుని చూడగలుగుట దీనికంటె అనంతగుణములు కష్టతరమని వేరుగా చెప్పనవసరము లేదు గావున మరింత దీక్షతో పనిచేయవలెను భగవంతుడున్నాడనునట్టి నమ్మకము మనకులేనిచో అన్వేషణమునందు పట్టుదల తగ్గిపోవును

మనచర్మ చక్షువులకునిత్యుడైన భగవంతుడు కనబడడు అనిత్యమగుప్రపంచము కనబడును గాన మనము ప్రపంచము సత్యమనియును భగవంతునిస్థితి సంశయాస్పదమనియును తలచుచుందుము, బాహ్యరూపములు భ్రమజనకములని మన మెరిగియుండియును క్షణికములగు వీటిని శాశ్వతములని నమ్ముచుందుము. ఇవిఅస్థిరములని తెలుసుకొనగలిగినచో అర్ధభాగము నెరవేరినట్లగును. అస్థిరములగు వీటినిగూర్చి అహంకారమమకారములను వదలిననేగాని భగవంతునిగూర్చి అన్వేషించుటకు మనకు తీరుబడికలుగదు. మన తీరుబడివేళలో మాత్రమే భగవంతునిగూర్చి అన్వేషించు నెడల అదియొన్నటికిని కొనసాగదు

అస్పృశ్యతా నిర్మూలనముగూడ మహత్తరమగు భగవదన్వేషణలో నొకభాగమే. అస్పృశ్యత గొప్పతప్పని మనము ధ్రువపరచుకొంటిమి. లేనిచో మనము అస్పృశ్యతా నిర్మూలనమునుగూర్చి పనిచేయజాలము ఈసత్యమును మనమితరులకు బోధింపవలెననిన అందులకు అవసరములగు నిబంధనలననుసరించి వివేకముతో పనిచేయవలెను, వాటినిగూర్చి యీపత్రికలో చాలసారులు వ్రాయబడెను.‟ అని మహాత్ముడు వ్రాసెను.

[హరిజన్]

పిచ్చికా క్రొత్తమందు

ఢక్కా, సెప్టెంబరు ౨ తే.


రాంచిపిచ్చి ఆసుపత్రిలో స్త్రీపురుషులు కలిసి [illegible]లని యున్నారు. కలిసిభోజనముచేసి విహరించుచుందురు. ఇ[illegible] వలన చాల మంచిఫలితములేర్పడినవి మగవారి కాడువా[illegible] సహవాసము, ఆడువారికిమగవారి సహవాసమును పిచ్చిమ[illegible]టిలో చాలఉపకరించగలవు ఇది నిక్కమగుసంగతి [illegible] పొందియున్నవారితో ఆడువారు మగవారినితరగతుల విచ[illegible] చునట్లును మగవారాడువారివిషయమై జాగ్రత్త వహించ[illegible]ను నియమించిన చాలమేలుకలుగును కానియీదేశములో చారవ్యవహారము లింపుకువిరుద్ధముగా నుండుటవలన ఇట్టి[illegible]ని ప్రవేశపెట్టబడుటకు ప్రబలమగు ప్రాతిపాల్య మేర్పడ[illegible]ను.

రెండవవిషయ మేమన పిచ్చివారిని బెదరించుటకు [illegible]సించి వారికిమరింతపిచ్చియెత్తించుట కెట్టితవము. వారిమన[illegible] కనుగొని చాలదయగాను జాగ్రత్తగాను వ్యవహరించవ[illegible]యుండును. మానసికవ్యాధి ఆసుపత్రులవలెగాక హోట[illegible]లెనుండవలెను. నాటకములు, సినిమాలు మొదలగునవి [illegible]ముట కవకాశము లుండవలెను.

మూడవది కలిసిపాలిసచేయుపనులు అటలాడ[illegible]దలగువానియందు వీరిని నియమింపవలెనని కర్నల్ [illegible]చ్చినికిదుర్యవిధమును గురించి ఓకెన్ బర్క్లీ‌హిల్ గా[illegible]సించిరి.

చీఫురాంచిలో కాంకేలోనున్న యూరోపియను [illegible] నసిక వైద్యశాలకు, సూపరింటెండెంటు అచ్చట వీరిపద్ధ[illegible] అవలంబింపబడుచున్నవి,

---



కంటిబాధ చెప్పవెల్లు?

కళ్లునీరుకమ్ముట మండుట,దురదలు, చిట్లించుట, తిరుగుట, మొల్ల, మసక, తలనొప్పి, నరములులాగుట, మందపుచూపు, అలసట, చిన్నగొట్టుతనము, హిస్టరియా, మూర్ఛ, నరముల దౌర్బల్యము, అక్షరములు ప్రాకుట, మసకబారుట, చదువునపుడు కునికిపాట్లు, ఎక్కువకాలము చదువనిచ్చలేకుండుట, బడినుండి పారిపోవుట, తడుముకొనుట, చదువునందు వెనుకంజవేయుట, పుస్తకముల మామూలు ప్రకారముంచుకొనకుండుట (అతిగా వంపుగాగాని బహుదగ్గఱగా గాని లేదా బహుదూరముగా గాని నుంచుకొనుట).

ఈపై లక్షణముల నశ్రద్ధజేయుచో రోగికి నీరసస్థితియు నరములదుర్బలత్వము, పనిచేయజాలమియు, మిక్కిలి బాధయు, వెనుకబడియుండుటయు, రెప్ప లల్లాడుటయు, అలసటబడిన చూపును, కనురెప్ప వెంట్రుకలు పూర్తిగా నూడిపోవుటయు, కంటిచుట్టును నల్లని చారలును, నీరుక్రమ్మని నేత్రముల చుట్టును మడతలును, మందమైన కనురెప్పలును సంప్రాప్తమగును.

ఈపై లక్షణములు నేవైనయను సందేశమును (అనగా నేత్రవైద్యుల సహాయమును బొందుము) దెలుపును. పాఠశాలకు బోవు బాలకులు తమ యపాయమును గుర్తించజాలని పసితనమున నుండుటచే నింగ్లాండు, అమెరికా దేశములయందు విద్యాచట్టమే నేత్రవైద్య ప్రవీణులను, తల్లిదండ్రులను, నుపాధ్యాయులను, మనోనైతిక భౌతికారోగ్యముల కొంతవఱకు కృశింపజేయు నీపై లక్షణముల నివారణచేయ నియమించుచున్నది.

దృష్టి సరిగా నానక (నల్లబల్లపైనుండు దానిని చదువజాలక) చదువునందు వెనుకబడియుండు పలువురు బాలురు పాఠశాలయందు బండలని పిలువబడుచున్నారు. కాని త్రోడిబాలురలో వెనుకబడియుండుటకు వారినేత్రములు సరిగా నుపయోగింపబడ లేకుండుటయే కారణము.

పరిశీలనగల యుపాధ్యాయులకు, కొంతమంది బాలురు తలనొప్పిచే బాధ పడుటయు, కునికిపాట్లు, నేత్రములయందలి నరముల ఒలము తప్పోవుటచే గలుగు యలసట, తత్కారణమున సాయంత్రము రెండుగంటలకు నరికి వచ్చునావలింతలు, మామూలుగా గోచరించు సంగతులే. ఇట్టి సందర్భముల పిల్లవానిచే మానసికముగ పనిచేయించుట నేరహూవమగు యపాయము. వలయన నేత్రములు పైనజెప్పిన నరసంబంధమగు రుగ్మతలకు కారణమై పిదప చికిత్సకు కష్టతరమై యుండును.

పైనచెప్పిన లక్షణముల గుఱించియు నేత్రవిషయమగు సంగతులును మాచే నుచితముగా సప్లయి చేయబడును. అవి యుపాధ్యాయునిచే నేత్రరోగముల కెఱయగువారిని గుర్తింపజేయును. కంటికి శ్రమయెక్కువ లేకుండుటకై వారిని స్కూలులో నల్లబల్లకు దగ్గఱగా కూర్చుండ బెట్టవలయును

బాలురకై, బ్రద్దలుకనప్పుడు నలుసు వెగరబడకుండునట్టి 'స్ప్లిన్ టేనియల్ లెన్సెస్' సప్లయి చేయబడుచున్నవి. గావున సులోచనముల ధరించి యాటలాడు బాలురకు ప్రమాద వశమున బ్రద్దలయినను నివి సురక్షితములు.

హారీ అండు కో

సులోచనముల వర్తకులు, నేత్రవైద్య ప్రవీణులు (లండన్)

124, జేమ్సువీధిసికింద్రాబాదు.

REG. No. N. 45

Reg. No. M 35

23

(STAMP)

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy